నవభూమి
www.navabhoomi.in
5 విజయవాడ
ఆదివారం
24 | ఆగస్టు | 2025


# పెదకడిమి,అమ్మపాలెం,గ్రామాల్లో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం



**దెందులూరు ఆగస్టు 23 నవభూమి:** సుపరిపాలనపై తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా శనివారం పెదవేగి మండలంలోని పెదకడిమి అమ్మపాలెం భోగాపురం గ్రామాల్లో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పర్యటిస్తూ గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పాలనను ప్రజలకు వివరించారు. పెదవేగి మండలం పెదకడిమి గ్రామంలో రూ 57.49 లక్షల అంచనా విలువతో నిర్మించిన అంతర్గత సి సి రోడ్లు, సిసి డ్రైన్స్ ప్రారంభం , బిల్డింగ్ నుండి పర్వతనేని వెంకటేశ్వరావు ఇంటి వరకు 11.80 లక్షల అంచనా విలువతో నిర్మించనున్న సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన అమ్మపాలెం గ్రామంలో 15 లక్షల అంచనా విలువతో నిర్మించిన రోడ్డును ప్రారంభించారు. అదేవిధంగా అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ఆపదలో అపన హస్తం అందిస్తూ ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులను బాధితుల ఇంటి వద్దకే వెళ్లి ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా పెదకడిమీ గ్రామానికి చెందిన కడియాల శ్రీరామ్ చౌదరి, దోప్పలపూడి సుమంత్ తెలుగుదేశం పార్టీలో చేరగా దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ కండువా కప్పి పార్టీలోకి సాధనంగా ఆహ్వానించారు. అనారోగ్యంతో బాధపడుతున్న పలువురిని పరామర్శించి అవసరమైన వైద్య చికిత్సకు అన్ని విధాల అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అదేవిధంగా గ్రామంలో ఉన్న పలు సమస్యలను స్వయంగా పరిశీలిస్తూ సత్వరమే వాటిని పరిష్కరించేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. తమ గ్రామానికి విచ్చేసిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్‌కి స్థానిక కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అడుగడుగున పూలమాలలతో, పుష్ప గుచ్ఛాలతో, శాలువాలతో సత్కరిస్తూ మహిళలు మంగళహారతులతో ఆహ్వానం పలుకుతూ ఘన స్వాగతాలు పలికారు. పెదవేగి మండలం టిడిపి అధ్యక్షులు ఈడుపుగంటి అనిల్ కుమార్ తో పాటు పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## శివలింగానికి అభిషేకం నిర్వహిస్తున్న దృశ్యం

### కన్నుల పండుగగా అమావాస్య పూజలు



**ఆదోని ఆగస్టు 23(నవభూమి ప్రతినిధి,):** ఆదోనిలో వెలసిన శ్రీ గంగాభవాని దేవాలయంలో శనివారం రోజు అమావాస్య పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో ఆలయ అర్చకులు సత్యనారాయణ స్వామి, మధుసూదన్ రావు, నిర్వహించారు. శివలింగానికి అర్చనలు, అభిషేకాలు, నిర్వహించి స్వామివారిని అలంకరించారు. గంగపుత్ర సంఘం నాయకులు తెలుగు ఈరన్న, ఆటో వెంకటేష్, మేఘనాథ్, బ్యాంకు వీరేష్, మార్కెట్ వీరన్న, టిఎన్ఎస్ఎఫ్ నాయకులు రామాంజనేయులు, సూర్య, దుల్లయ్య, శివ నాగేంద్ర, బాలరాజు, దీపక్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని పూజలు చేశారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## జనసేన పార్టీ కార్యాలయ ఇన్చార్జ్ తిరుపతి వాసు జన్మదిన వేడుకలు



**దెందులూరు ఆగస్టు 23 నవభూమి :** జనసేన పార్టీ బలోపేతంలో తనదైన విశేష కృషి చెయ్యడమే కాకుండా దెందులూరు నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయాన్ని, కార్యక్రమాలను ఒక రథసారధిలా ఒక్కడై అందరిని కలుపుకొని ముందుకు నడిపిస్తూ,దెందులూరు నియోజకవర్గం లో మన జనసేన పార్టీని,మన నాయకుడు కొఠారు ఆదిశేషు గారి పేరు ప్రతిష్టలను అన్ని దిక్కులా విస్తరింపచెయ్యడంలో ముఖ్య భూమిక పోషిస్తూ,జనసైనికులకు పూర్తి సమయం అందుబాటులో ఉంటూ వారికి సహాయ సహకారాలు అందిస్తూ ముందుకు సాగుతున్న పెదవేగి మండల జనసేన నాయకులు,దెందులూరు నియోజకవర్గ జనసేన కార్యాలయ ఇంచార్జి తిరుపతి వాసు కి దెందులూరు నియోజకవర్గ జనసేన పార్టీ ముఖ్య నాయకులు కొఠారు ఆదిశేషు, లక్ష్మీ దంపతులతో పాటు పలువురు వాసుకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు

## కొవ్వలిలో స్వర్ణాంధ్ర స్వచంద్రపై అవగాహన ర్యాలీ







**దెందులూరు ఆగస్టు 23 నవభూమి :** కొవ్వలి గ్రామపంచాయతీలో ప్లాస్టిక్ రహిత గ్రామంగా పారిశుధ్య పరిరక్షణలోనూ ముందుండే విధంగా ఉత్తమ పంచాయతీగా కొవ్వలి గ్రామపంచాయతీ తీర్చిదిద్దే క్రమంలో గ్రామస్తులందరూ తమ సహాయ సహకారాలు అందించాలని కొవ్వలి గ్రామపంచాయతీ కార్యదర్శి పెదప్రోలు ఆదిలక్ష్మి , సర్పంచ్ సర్పంచ్ మధులత అన్నారు. శనివారం దెందులూరు మండలం కొవ్వలి గ్రామంలో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా సచివాలయ సిబ్బంది గ్రామ రెవెన్యూ సచివాలయ అన్ని శాఖల అధికారులతో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. తడి చెత్త,పొడి చెత్తలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో పలు శాఖల అధికారులు పాల్గొన్నారు. గ్రామస్తులకు తడిచెత్తా పొడి చెత్తల పై అవగాహన కలిగిస్తూ గ్రామంలో పారిశుధ్య పరిరక్షణ పనులు నిర్వహించారు

## మాజీ హెూం మంత్రిని పరామర్శించిన పలువురు

**దెందులూరు ఆగస్టు 23 నవభూమి:** ఏపీ మాజీ హెూమ్ మంత్రి, గోపాలపురం నియోజకవర్గం వైస్సార్సీపీ కన్వీనర్ శ్రీమతి తానేటి వనిత, శ్రీనివాస్ దంపతులను వైస్సార్సీపీ నాయకులు, లిడ్ క్యాప్ మాజీ డైరెక్టర్ సొంగా సందీప్ తాడేపల్లిగూడెం లోని వారి నివాసంలో శనివారం పరామర్శించారు. శ్రీనివాస్ తండ్రి బాబురావు ఇటీవల మృతి చెందిన నేపథ్యంలో వనిత దంపతులను పరామర్శించి, వారి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వీరితో పార్టీ నేతలు సొంగా చినబాబు, సింగిరెడ్డి అశోక్, పార్టీ అభిమాని సొంగా వెంకటేశ్వరరావు, దెందులూరు నియోజకవర్గం సీనియర్ జర్నలిస్ట్ కొత్తపల్లి వంశీ కుమార్, తదితరులు ఉన్నారు.





### పెదవేగి ఎస్ఎంసి ఆసుపత్రిలో

# మెగా ఉచిత వైద్య శిబిరం

◆ లండన్ డాక్టర్లు ట్రేసి,కర్మన్ పలువురు వైద్యుల వైద్య సేవలు






**దెందులూరు ఆగస్టు 23 నవ భూమి. :** గ్రామీణా ప్రాంతాల్లో ఖరీదైన వైద్యాన్ని పేదలకు అతి తక్కువ ధరకే అందించడంతో పాటుగా విద్య, వైద్యాన్ని పేదలందరికీ అందుబాటులో అందించాలని మంచి ఉద్దేశంతో ఎస్ఎంసి ట్రస్టు ద్వారా ఆసుపత్రి తో పాటు ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నామని ఎస్ఎంసి వైద్య, విద్య సంస్థ ట్రస్ట్ చైర్మన్ రెవరెండ్ ఫాదర్ డాక్టర్ చుక్కా డొమెనిక్ అన్నారు.

శనివారం మండలంలోని పెదవేగి కూచిపూడి రహదారి పక్కన ఉన్న ఎస్ఎంసి ఆసుపత్రి ఆవరణలో మెగా ఉచిత వైద్య శిబిరాన్ని లండన్ కి చెందిన ప్రముఖ డాక్టర్లు ట్రేసి, కర్మన్ పలువురు డాక్టర్ల ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఎస్ఎంసి ట్రస్ట్ సంస్థల డైరెక్టర్ చుక్కా అవినాష్ రాజు ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా పెదవేగి మండలం తో పాటు శివారు గ్రామాలకు చెందిన 400 మంది రోగులకు ఎస్ఎంసి ఆసుపత్రి ఆధ్వర్యంలో ప్రముఖ జనరల్ వైద్యులు చుక్కా తన్య రాజ్, జనరల్ ఫిజీషియన్ కే సంధ్యారాణి , డాక్టర్లు హరికృష్ణ, గీతిక ,జి సుమంత్, కే సందీప్, కాటంనేని శిల్పాల ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించి అవసరమైన వారికి కంటి పరీక్షలు బీపీ షుగర్, కీళ్ల వ్యాధులు సంబంధించిన పరీక్షలు నిర్వహించి ఉచితంగా ఎస్ఎంసి ట్రస్ట్ ఆధ్వర్యంలో మందులను అందజేశారు. ఈ సందర్భంగా వైద్య శిబిరానికి వచ్చిన వారికి పలు రకాల పరీక్షల నిర్వహించి అవసరమైన వారికి మందులు అందించడంతోపాటు కంటి సమస్యతో బాధపడి పేదవారైన వారికి కళ్ళజోళ్ళు అందించేందుకు వాళ్లకు అవసరమైన కళ్ళజోళ్ల సైజులను నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ఎంసి ఆసుపత్రి సిబ్బంది వైద్యులు ఎస్ఎంసి ఉద్యోగులు పాల్గొన్నారు. అవసరమైన వారికి త్వరలో కళ్ళజోళ్ళు అందించడం జరుగుతుందని ఎస్ఎంసి ట్రస్ట్ డైరెక్టర్ అవినాష్ రాజు తెలిపారు

# అన్ని చోట్లా పరిశుభ్రత పాటించాలి

◆ స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి








**అనంతపురం, ఆగస్టు 23 నవభూమి బ్యూరో:** వర్షాకాలం నేపథ్యంలో అన్నిచోట్ల పరిశుభ్రత పాటించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ పిలుపునిచ్చారు. శనివారం పుట్లూరు మండలం కడవకల్లు గ్రామంలో ఆగస్టు నెలకు సంబంధించి 'వర్షాకాలం పరిశుభ్రత' అనే థీమ్ తో నిర్వహించిన స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర 2025 కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఇందులో భాగంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించి సర్కిల్ లో స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేశారు. అంతకుముందు గ్రామంలో లబ్ధిదారులు లక్ష్మీదేవి, భూలక్ష్మి ఇంటి వద్ద ఒక్కొక్కటి 6,000 రూపాయల నిధులతో ఉపాధి హామీ కింద నిర్మిస్తున్న వ్యక్తిగత సోక్ పిట్ల నిర్మాణానికి జిల్లా కలెక్టర్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వ్యక్తిగత సోక్ పిట్లను ఏర్పాటు చేయడం వల్ల ఎలాంటి ఉపయోగం ఉంది, వీటి గురించి మీకు ఎవరు తెలిపారు, తదితర వివరాలను జిల్లా కలెక్టర్ ఆరా తీయగా, ఇంటిముందు నీటి గుంతను ఏర్పాటు చేసుకుంటున్నామని, దీని ద్వారా వృధా నీరు అక్కడే ఇంకిపోతుందని లబ్ధిదారులు తెలిపారు. అనంతరం గ్రామంలో ఉపాధి హామీ కింద మంజూరైన సిసి రోడ్స్ ని మొదలు పెట్టాలని, గ్రామంలో మ్యాజిక్ డ్రైన్స్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని డ్వామా పీడీని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అనంతరం గ్రామంలో చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం వద్ద జిల్లా కలెక్టర్ మొక్కలు నాటారు. చెత్త నుంచి సంపద తయారీ కేంద్రంలో సేఫ్టీ గ్లౌజ్, జాకెట్లు ఇస్తున్నారా అంటూ షెడ్ మిత్రను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ కేంద్రంలో వానపాములు వదిలారా, వర్మీ కంపోస్ట్ సేల్స్ చేశారా అంటూ వివరాలు ఆరా తీశారు. సంపద కేంద్రం చుట్టూ పిచ్చి మొక్కలను తొలగించాలని పంచాయతీ సెక్రెటరీని ఆదేశించారు. తదనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మరుగుదొడ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేతులు ఎలా శుభ్రం చేసుకోవాలో డెమో చేసి చూపించారు. పాఠశాలలో కమ్యూనిటీ సోక్ పిట్ ను పరిశీలించారు. పాఠశాల ప్లేగ్రౌండ్ కోసం అవసరమైన స్థలం గ్రామంలో గుర్తించాలని తహసీల్దార్ కి జిల్లా కలెక్టర్ సూచించారు. అనంతరం సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో మన ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, మహనీయులు టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి జిల్లా కలెక్టర్ ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాకాలం మొదలైందని, వర్షాకాలంలో మనం పాటించాల్సిన పరిశుభ్రతను తప్పనిసరిగా పాటించాలన్నారు. గ్రామంలో రోడ్లు ఉన్నా డ్రైన్ లేదని, నిధులు చూసి డ్రైన్స్ మంజూరు చేస్తామని, గ్రామంలో మారెమ్మ ఆలయం నుంచి లోపల ఉన్న కాలనీకి నీరు నిల్వ ఉండకుండా వెళ్లేలా మ్యాజిక్ డ్రైన్ ని మంజూరు చేస్తున్నామన్నారు. గ్రామంలో ఎక్కువ ఇంకుడు గుంతలను త్వరితగతిన చేపడతామన్నారు. ఇల్లు, కార్యాలయాల వద్ద, ఎక్కడ పని చేస్తే అక్కడ పరిశుభ్రత ప్రతి ఒక్కరూ పాటించాలని, ఇంటి చుట్టూ దోమలు లేకుండా చూసుకోవాలని,



దోమలు కుడితే అనారోగ్యం పాలవుతారని, పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. వర్షం బాగా రావడంతో యూరియాను కోరుకుంటూ చాలామంది రైతులు షాపు వద్దకు వెళుతున్నారని, దీని గురించి జిల్లా స్థాయిలో టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 50 శాతం యూరియా ప్రభుత్వం వద్ద ఉందని, 50 శాతం ప్రైవేటు వారికి ఇవ్వడం జరిగిందని, ప్రైవేట్ వారు యూరియా కావాలని అడిగితే యూరియాతోపాటు కాంప్లెక్స్ తీసుకోవాలని, దాని నుంచి ఎక్కువ డబ్బులు తీసుకుంటున్నారని ఫిర్యాదులు వచ్చాయని, వారందరిపై కఠినమైన చర్యలు ఉంటాయన్నారు. రైతుల ఏమడుగుతారో దాన్ని మాత్రమే ప్రైవేట్ షాపుల వారు ఇవ్వాలన్నారు. ప్రస్తుతం ఖరీఫ్ కొనసాగుతోందని, రబీలో కూడా యూరియా దొరుకుతుందా లేదా అని అపోహ రైతులలో ఉందని, ఏ సీజన్ ఉంటే ఆ సీజన్ కి కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం యూరియా ఇస్తుందని, ఎవరూ కూడా కంగారుపడాల్సిన అవసరం లేదన్నారు. ఇప్పుడు ఖరీఫ్ కి కావాల్సిన యూరియా మాత్రం రైతులు తీసుకోవాలన్నారు. రైతులకు సరిపడా యూరియా ప్రభుత్వం తరఫున ఇవ్వబడుతుందని, సరిపడా నిల్వలు ఉన్నాయన్నారు. రైతులకు ఎంత అవసరం అవుతుందో అంత యూరియాను మాత్రమే తీసుకోవాలన్నారు.

యూరియాకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూస్తామన్నారు. ఆ తర్వాత షెడ్ మిత్రలు, క్లాప్ మిత్రలకు యూనిఫామ్ పంపిణీ చేసి, శాలువా కప్పి జిల్లా కలెక్టర్ సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో డిపిఓ నాగరాజు నాయుడు, జెడ్పి సీఈవో రామసుబ్బయ్య, డ్వామా పిడి సలీమ్ భాష, డ్వామా తాడిపత్రి ఏపిడి పుల్లారెడ్డి, ఏపిఓ తులసిప్రసాద్, తహశీల్దార్ శేషారెడ్డి, ఈఓఆర్డీ శివప్రసాద్, సర్పంచ్ రామాంజనేయులు, హౌసింగ్ ఏఈ సంధ్య, పంచాయతీ సెక్రెటరీ ఈశ్వరమ్మ, సచివాలయ ఉద్యోగులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణ ఆంధ్ర పాటించాలి





**అనంతపురం ఆగస్టు 23 నవభూమి:** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ జిల్లా కార్యాలయం ఆవరణం నందు స్వచ్ఛ ఆంధ్ర "కార్యక్రమాన్ని వైద్య ఆరోగ్యశాఖ జిల్లా అధికారి డాక్టర్ ఈ బి దేవి తమ కార్యాలయ సిబ్బందితో కలిసి కార్యాలయం ఆవరణం ప్రాంతాన్ని శుభ్రపరచడం తో పాటు మొక్కలు నాటడం జరిగింది,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రాథ మిక ఆరోగ్య కేంద్రాలలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అలాగే ఆసుపత్రి ఆవరణం లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని కూడా చేపట్టాలని సూచించారు ప్రతి ఒక్కరికి వారు నివసించే ప్రాంతంలో వారు పనిచేసే ప్రాంతంలో పరిసరాల పరిశుభ్రత ఎంతో ముఖ్యమని పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండడానికి అవకాశం ఉంటుందని, ఆరోగ్యమే మహాభాగ్యమని కావున ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలియపరిచారు, అలాగే స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో బాధ్యతగా పాల్గొంటామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ పరిపాలన అధికారి గిరిజ మనోహర్ రావు, మలేరియా అధికారి ఓబులు ,డా నరేంద్రరెడ్డి , హెచ్ ఈ ఈ ఓ నాగరాజు ,డెమో త్యాగరాజ్ ,ఆరోగ్య బోధన అధికారి గంగాధర్ ,పి యం ఓ నాగన్న ,బలరాంరెడ్డి,ఎన్ హెచ్ ఎం కిషోర్ ,సురేష్ ,ఇతర కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## దెందులూరులో స్వర్ణాంధ్ర స్వచ్ఛంద్రపై అవగాహన ర్యాలీ కార్యక్రమం

### దెందులూరు గ్రామ పంచాయతీ అభివృద్ధికి గ్రామస్తులందరూ సహకారం అందించాలి



**దెందులూరు ఆగస్టు 23 నవభూమి :** నియోజవర్గ ముఖ్య కేంద్రమైన దెందులూరు గ్రామపంచాయతీలో ప్లాస్టిక్ రహిత గ్రామంగా పారిశుధ్య పరిరక్షణలోనూ ముందుండే విధంగా ఉత్తమ పంచాయతీగా దెందులూరు గ్రామపంచాయతీ తీర్చిదిద్దే క్రమంలో గ్రామస్తులందరూ తమ సహాయ సహకారాలు అందించాలని దెందులూరు గ్రామ పంచాయతీ సర్పంచ్ తోట ఏసమ్మ, గ్రామపంచాయతీ కార్యదర్శి స్టాలినిస్ బాబు అన్నారు. శనివారం దెందులూరు గ్రామంలో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా సచివాలయ సిబ్బంది గ్రామ రెవెన్యూ సచివాలయ అన్ని శాఖల అధికారులతో కలిసి అవగాహన ర్యాలీని నిర్వహించారు. తడి చెత్త,పొడి చెత్తలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో పలు శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దెందులూరు సొసైటీ బ్యాంక్ అధ్యక్షులు గారపాటి కొండయ్య చౌదరి, ఎంపీటీసీ పెనుబోయిన శేషారత్నం, ఏపీ యాదవ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ పెనుబోయిన మహేష్ యాదవ్, టిడిపి సీనియర్ నాయకులు సంపంగి వేణుగోపాల తిలక్, జిల్లా బీసీలు కార్యదర్శి ఇప్పిలి వెంకటేశ్వర యాదవ్, ఉప సర్పంచ్ బర్నాల అప్పారావు, గ్రామ టిడిపి అధ్యక్షులు కొల్లిపర భాస్కరరావు, మైనార్టీ సెల్ నాయకులు షేక్ జహీర్ అహ్మద్, పంచాయతీ వార్డు నెంబర్ బూర్లే బాలకృష్ణ యాదవ్, అంగన్వాడీ టీచర్లు ఆశ వర్కర్లు పలు శాఖల అధికారులు అవగాహనరలిలో పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### జిల్లా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ





**అనంతపురము, ఆగస్ట్23 నవభూమి:** ప్రతి ఒక్కరు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని "వర్షాకాలంలో కలిగే అనారోగ్య సమస్యలు, తగు జాగ్రత్తల" పై తమ తోటి వారికి అవగాహన కల్పించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ పేర్కొన్నారు. శనివారం ఉదయం స్థానిక జిల్లా కలెక్టరేట్ నందు నిర్వహించిన స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా జెసి పాల్గొని అధికారులతో స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ ఆగస్టు మాసానికి సంబంధించి స్వచ్ఛ ఆంధ్ర థీమ్ వర్షాకాల నేపథ్యంలో మాన్సూన్ హైజీన్ అని, ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ తమ పరిసరాల పరిశుభ్రత కొరకు ప్రతి రోజు కొంత సమయం కేటాయించి తమ వంతు కృషిగా స్వచ్ఛత కార్యక్రమాల కొరకు శ్రమదానం చేసి పరిశుభ్ర ఆంధ్రప్రదేశ్ సాధించే దిశగా సంకల్పానికి కట్టుబడి ఉండాలని, తోటి వారికి కూడా "వర్షాకాలంలో కలిగే అనారోగ్య సమస్యలు, తగు జాగ్రత్తల" పై అవగాహన కల్పించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎ.మలోల, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి బాలకొండయ్య, కలెక్టరేట్ ఏవో అలెగ్జాండర్, కలెక్టరేట్, ఖజానా శాఖ అధికారులు, సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

## ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం జీవితం ఆదర్శనీయం - స్ఫూర్తిదాయకం

### జెసి శివ్ నారాయణ్ శర్మ

**అనంతపురము, ఆగస్ట్23 నవభూమి:** ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు, మన ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు ఆంధ్ర రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించారని వారి జీవితం స్ఫూర్తిదాయకం ఆదర్శనీయం అని అనంతపురం సంయుక్త కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ పేర్కొన్నారు. శనివారం ఉదయం స్థానిక కలెక్టరేట్ మినీ మీటింగ్ హాల్ నందు మహనీయులు టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని వారి చిత్ర పటానికి జెసి పుష్పాలు సమర్పించి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటంలో ప్రకాశం పంతులు చూపిన తెగువ, ధైర్యం నిరుపమానం అని, సైమన్ గో బ్యాక్ అంటూ బ్రిటీష్ వారి తుపాకీ గుండ్లకు ఎదురొడ్డి నిలిచి ఆంధ్రకేసరిగా పేరుగడించారనీ కొనియాడారు. రాష్ట్ర అభివృద్ధికి ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు గారు విశేష కృషిచేశారనీ వారి ఆశయసాధనకు ప్రతిఒక్కరం కృషిచేద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఏ.మాలోల, అనంతపురం ఆర్ డి ఓ కేశవ నాయుడు, డీఎస్పీ శ్రీనివాస రావు, అశ్రఫ్ అలీ, జిల్లా విద్యాశాఖ అధికారి ప్రసాద్ బాబు, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి బాలకొండయ్య, జిల్లా పర్యాటక శాఖ అధికారి జయ కుమార్, కలెక్టరేట్ ఏవో అలెగ్జాండర్, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



నవభూమి
www.navabhoomi.in
6 | విజయవాడ
ఆదివారం
24 । ఆగస్టు । 2025

# మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోండి



**అనంతపురం, ఆగస్టు 23 నవభూమి బ్యూరో:** మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి Meekosam.ap.gov.in (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.ఈనెల 25వ తేదీన కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణలిఈనెల 25వ తేదీన సోమవారం అనంతపురం కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలన్నారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పును తీసుకురావాలని సూచించారు. సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్ కి మెసేజ్ వస్తుందని, అర్జీదారులు వారి ఫోన్ ను చెక్ చేసుకోవాలన్నారు. నోటీసులు, ఎండార్స్మెంట్ ను వాట్సప్ లో పంపిస్తున్నామని, ఎండార్స్మెంట్ బై రిజిస్టర్ పోస్ట్ మీరు ఇస్తున్న అడ్రస్ కు పంపిస్తున్నామన్నారు. అర్జీ ఇచ్చేటప్పుడు దానిని కరెక్ట్ గా దానిని పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావాలన్నారు. జిల్లా ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఎమ్మెల్యే దగ్గుపాటి ఆదేశాలతో మరువ వంకలో చురుగ్గా పూడిక తీత పనులు



**అనంతపురం ఆగస్టు 23 నవభూమి:** నగరంలో గత కొన్ని రోజులుగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఎమ్మెల్యే దగ్గుపాటి అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. మరువ వంక, నడిమి వంకలో పూడిక లేకుండా చూడాలని ఆదేశించారు. మరువ వంకలో పిచ్చి మొక్కలు పెరిగిపోవడం, పూడిక ఎక్కువగా ఉండటంపై స్పందించారు. ముందు జాగ్రత్త చర్యలుగా పూడికతీత పనులు చేపట్టాలని ఆదేశించారు. ఎమ్మెల్యే ఆదేశాలతో ప్రస్తుతం మరువ వంకలో పూడిక తీత పనులు వేగవంతంగా సాగుతున్నాయి. మురుగునీటితో పాటు వర్షపు నీరు పెద్ద ఎత్తున వచ్చినా ప్రవాహానికి ఇబ్బంది లేకుండా పనులు చేస్తున్నారు. దీనిపై ఎమ్మెల్యే దగ్గుపాటి అధికారుల ద్వారా పర్యవేక్షిస్తున్నారు..

## రైతు సేవా కేంద్రంలో యూరియా పంపిణీ



**నందవరం, ఆగస్టు 23,(నవభూమి):** నందవరం మండలం ముగతి గ్రామంలో రైతు సేవా కేంద్రంలో సహకార పరపతి సొసైటీ చైర్మన్ ధర్మపురం గోపాల్,టీడీపీ మండల కన్వీనర్ మాచాపురం ఖాసిం వలి, గ్రామ టిడిపి నాయకులు భార్గవ్ యాదవ్,టీడీపీ గ్రామ అధ్యక్షులు గుగ్గిరి నరసింహులు మరియు సచివాలయం సిబ్బందితో రైతులకు యూరియా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో రైతులందరూ సంతోషంగా ఉన్నారని తెలిపారు. అన్నదాత సుఖీభవ పథకం కింద రైతులకు ప్రతి ఏటా 20,000 జమ చేస్తుందని,మొదటి విడతగా ఏడు వేలు జమ చేయడం జరిగిందన్నారు. తెలుగుదేశం పార్టీతోనే రైతుల అభివృద్ధి సాధ్యమని అన్నారు.అదేవిధంగా రైతులందరికీ యూరియా కొరత లేకుండా ప్రభుత్వం మరియు ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డి చర్యలు తీసుకుంటారని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.రైతులు తగిన మోతాదులో యూరియా ని వాడాలన్నారు.ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు కొండారెడ్డి,కదబూరి,దస్తగిరి,నరసన్న, రైతులు పాల్గొన్నారు.

## అన్నదాత సుఖీభవ పథకంపై తాసిల్దార్ సమీక్ష





**దెందులూరు ఆగస్టు 23 నవభూమి :** అన్నదాత సుఖీభవ పథకంపై తహశీల్దార్ సమీక్ష సమావేశం నిర్వహించారు.శ్రీయుత తహశీల్దార్, దెందులూరు వారి అధ్యక్షతన ఈరోజు మండల వ్యవసాయ అధికారి మరియు గ్రామ అగ్రికల్చర్ అసిస్టెంట్లు అన్నదాత సుఖీభవ దరఖాస్తులు మరియు కౌలు రైతుల కార్డుల పురోగతిపై సమీక్ష నిర్వహించినారు.

## ఘనంగా ఒంగోలులో శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులు 154వ జయంతి వేడుకలు

### జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా

**ఒంగోలు, ఆగస్టు 23 (నవభూమి):** స్వాతంత్ర్య సమరయోధుడు, ఆంధ్రుల ఆవేశానికి, ఆత్మవిశ్వాసానికి ప్రతీక అయిన శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులు 153వ జయంతిని జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు.జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షుడు షేక్ సైదా నేతృత్వంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించారు. అనంతరం ప్రకాశం భవనం ప్రాంగణంలో, అలాగే లాయర్‌పేటలోని ప్రకాశం పంతులువారి కాంస్య విగ్రహాలకు కాంగ్రెస్ నాయకులు నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడిన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు షేక్ సైదా మాట్లాడుతూ, "స్వాతంత్ర ఉద్యమంలో బ్రిటిష్ తుపాకీకి గుండె చూపిన ధైర్యశాలి ప్రకాశం పంతులు నేటి తరానికి స్ఫూర్తిదాయకుడు. ఆయన త్యాగం, పోరాట స్ఫూర్తి ప్రతి భారతీయుడికి గర్వకారణం" అని తెలిపారు.కార్యక్రమంలో రాష్ట్ర కార్మిక, కర్షక కాంగ్రెస్ అధ్యక్షులు దర్శి నియోజకవర్గ సమన్వయకర్త కైపు వెంకట కృష్ణారెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు గోరంట్ల కోటేశ్వరరావు, లీగల్ సెల్ చైర్మన్ సుధర్శి రవి, ప్రధాన కార్యదర్శులు ఇరిగినేని వెంకట నరసయ్య, షేక్ రఉఫ్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మహేష్, మద్దిపాడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గురు బాబు,వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.





# స్వచ్ఛ శ్రీసత్యసాయి జిల్లాగా తీర్చిదిద్దండి




**పుట్టపర్తి,ఆగస్టు 23 నవభూమి:** స్వచ్ఛ శ్రీసత్యసాయి జిల్లా గా తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ టీ.ఎస్.చేతన్ పిలుపునిచ్చారు.శనివారం పుట్టపర్తి మున్సిపాలిటీ ఆధ్వర్యంలో స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా స్థానిక సత్యమ్మ గుడి సమీపంలో ఉన్న హనుమాన్ సర్కిల్ వద్ద జిల్లా కలెక్టర్ జండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీ సత్యమ్మ గుడి, హనుమాన్ సర్కిల్, మున్సిపల్ కార్యాలయం మీదుగా చిత్రావతి రోడ్డు సర్కిల్ వరకు కొనసాగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ మాట్లాడుతూ జిల్లాను స్వచ్ఛ శ్రీ సత్యసాయి జిల్లాగా తీర్చిదిద్దాలని, ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాల పరిశుభ్రత కొరకు ప్రతిరోజు కొంత సమయం కేటాయించాలని అన్నారు. తమ వంతు కృషిగా శ్రమదానం చేసి పరిశుభ్ర శ్రీ సత్యసాయి జిల్లా తో పాటు పరిశుభ్ర ఆంధ్రప్రదేశ్ సాధించే సంకల్పానికి కట్టుబడి ఉండాలని సూచించారు.వర్షాకాలంలో కలిగే అనారోగ్య సమస్యలు, తీసుకోవలసిన జాగ్రత్తలపై మన చుట్టుపక్కల ఉన్న వారికి ప్రతి ఒక్కరూ అవగాహన కల్పించాలన్నారు. ప్రతి ఇంటిలో తాగునీటి నిల్వలు శుభ్రంగా ఉంచాలని, చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా నిర్ణీత ప్రదేశాల్లో వేయాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని, వర్షపు నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.అలాగే గ్రామాలు, పట్టణాలలోని కాలువలు, డ్రైనేజీలు శుభ్రంగా ఉంచడం, పాఠశాలలు, ఆఫీసులు, మార్కెట్లు పరిశుభ్రంగా ఉంచడం ద్వారా ప్రజల ఆరోగ్యం బాగుంటుందని గుర్తు చేశారు. అందరి



భాగస్వామ్యంతోనే "స్వచ్ఛ శ్రీసత్యసాయి %–% స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్" లక్ష్యం సాకారం అవుతుందని పిలుపునిచ్చారు.అనంతరం స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్రలో భాగంగా మానవహారం ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పాటించాలని, స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ అందరిచేత ప్రతిజ్ఞను చేయించారు.ఈ కార్యక్రమంలో పుట్టపర్తి ఆర్డిఓ సువర్ణ, మున్సిపల్ కమిషనర్ క్రాంతి కుమార్, పశు సంవర్ధక శాఖ జెడి డా. సుబ్బదాసు, సాంఘిక సంక్షేమ శాఖ డిడి రెడ్డి బాలాజీ, గిరిజన సంక్షేమ శాఖ అధికారి మోహన్ రామ్, తాసిల్దారు కళ్యాణ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

# ఎరువులు కొరతను నివారించాలి:సిపిఎం



**మాడుగుల ఆగస్టు 24 నవభూమి:** ఎరువులు కొరతను నివారించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి వెంకన్న డిమాండ్ చేసారు.శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ ఖరీఫ్ సీజన్లో రైతాంగానికి కావాల్సిన యూరియా, డిఎపి, పొటాష్ మొదలైన ఎరువులు సరఫరా చేయడంలో తీవ్రంగా విఫలమయిందని తెలిపారు. ముఖ్యంగా వరి పంటకు రైతులు అధికంగా వినియోగిస్తున్న యూరియాను స్థానిక గ్రామ సచివాలయాల లోనూ, కో ఆపరేటివ్ సొసైటీ లోనూ తగినంతగా అందుబాటులో ఉంచడం లేదన్నారు.దీని వలన రైతాంగం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.ఇదే అవకాశంగా తీసుకొని ప్రైవేట్ వ్యాపారులు, డీలర్లు బ్లాక్ మార్కెట్లో 267 రూపాయలకు అమ్మాల్సిన యూరియాను, 350 నుండి 500 రూపాయలకు పైగా అమ్ముకొని రైతులను నిలువు దోపిడీ చేస్తున్నారని తెలిపారు.డి ఏ పి, సూపర్ ఫాస్పేట్ మొదలైన ఎరువులను కూడా అధిక ధరలకు అమ్ముతున్నారని తెలిపారు. మరోవైపు కల్తీ ఎరువులను సైతం రైతులకు అంటగట్టి నష్టాలకు గురి చేస్తున్నారని తెలిపారు.చోడవరం ప్రాంతంలో శ్రీలక్ష్మి ఫెర్టిలైజర్స్ డిఎపి ఎరువులు కల్తీ విషయం బయటపడిందని అన్నారు.కానీ దొరికితె దొంగ దొరకకపోతే దొర అన్న చందంగా అనేక చోట్ల ఇంకా కల్తీ వ్యాపారాలు కొనసాగుతున్నాయని తెలిపారు.వీటి పై సమగ్రంగా దర్యాప్తు జరిపి, చర్యలు తీసుకోవాలి డిమాండ్ చేసారు వీరిపై వ్యవసాయ శాఖ అధికారులు, జిల్లా అధికార యంత్రాంగం ఎరువులు నియంత్రణ చట్టం 1985 ప్రకారం చర్యలు తీసుకోవాల్సి ఉన్నప్పటికీ ఎక్కడా కూడా పూర్తిస్థాయిలో చర్యలు తీసుకోవట్లేదన్నారు.అందుకే ప్రతి ఏడాది కల్తీలు అధిక ధరలు వలన రైతులకు నష్టాలు కొనసాగుతూనే ఉన్నాయని తెలిపారు.ఈ మధ్య కాలంలో పడిన వర్షాలకు జిల్లాలో ముమ్మరంగా వరి నాట్లు అవుతున్నాయని అన్నారు.అనకాపల్లి జిల్లాలో సుగర్ ఫ్యాక్టరీలు మూతపడి, చెరుకు సాగు విస్తీర్ణం తగ్గడంతో గతం కంటే అధికంగా వరి పంటను రైతులు సాగు చేస్తున్నారని , ఈ పరిస్థితుల్లో యూరియా తక్షణ అవసరంగా మారిందన్నారు. కానీ దానికి అనుగుణంగా యూరియా అందుబాటులో లేకుండా పోతుందని తెలిపారు.రాష్ట్రం లో ఆగస్టు నెల నాటికి నాలుగు లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు అవసరం అయితే, ఇంకా విదేశాల నుంచి కేంద్ర ప్రభుత్వం పంపించే నౌకల ద్వారా వచ్చే ఎరువుల కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. 79 ఏళ్ల స్వాతంత్ర భారత దేశంలో వ్యవసాయం లో నేటికీ ఎరువుల కోసం విదేశీ కంపెనీల పైన, కార్పొరేట్ కంపెనీల పైన ఆధారపడడం తోనే సరిపోతుందని తెలిపారు.ఓడ పోర్ట్ కి చేరితేనే రైతులకు ఎరువులు అందే పరిస్థితి గా మారిందని అన్నారు.దేశంలోను రాష్ట్రంలోను ఎరువులు, పురుగుమందుల తయారీలో స్వయం సమృద్ధి సాధించక పోగా ఉన్న వాటిని కూడా కార్పొరేట్ కంపెనీల పరం చేస్తూ రైతాంగాన్ని తీవ్ర దోపిడికి గురి చేస్తున్నారని తెలిపారు.ఇటువంటి పరిస్థితిల్లో ఉన్నత అధికారులు , ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని ఎరువుల కొరతను నివారించాలని రైతులకు సరిపడా ఎరువులు సరఫరా చేయాలని వెంకన్న డిమాండ్ చేసారు.

# బిజెపి నేత కనుంపల్లి చిరంజీవి రెడ్డికి పెద్దపీట



**అనంతపురం. ఆగస్టు 23 నవభూమి బ్యూరో:** కృషి ఉంటే మనుషులు ఋషులవుతారు అన్న సామెత ను తరచూ వింటుంటాం. పట్టుదల, కృషి ఉంటే ప్రతి మనిషి ఏదైనా సాధించగలడు. ఆ సామెతను రుజువు చేస్తున్న వ్యక్తి కణంపల్లి చిరంజీవి రెడ్డి అని చెప్పవచ్చు. గత 30 సంవత్సరాలుగా రాజకీయాల్లో ఉంటూ ప్రజల్లో మంచి గుర్తింపు పొందారు. గతంలో 20 సంవత్సరాల పాటు ఆర్మీలో చిరంజీవి రెడ్డి పనిచేశారు. ఎక్స్ ఆర్మీగా ఉన్న కణంపల్లి చిరంజీవి రెడ్డి సిఆర్ఐటి విద్యాసంస్థను ఏర్పాటుచేసి కొంతమంది వేద విద్యార్థులకు ఉచితంగా విద్యను అందిస్తున్నారు. సిఆర్ఐటి విద్యాసంస్థ చైర్మెన్గా ఉంటూ, రాజకీయాల్లో కూడా రాణిస్తున్నారు . గత 10 సంవత్సరాల నుంచి బిజెపి పార్టీలో చురుకుగా పనిచేస్తున్నారు. చిరంజీవి రెడ్డి బిజెపి పార్టీకి సేవలందిస్తున్న విషయాన్ని గమనించిన బిజెపి పార్టీ ఆయనకు బిజెపి రాష్ట్ర కార్యదర్శిగా అధిష్టానం నియమించింది. మూడు సంవత్సరాలపాటు బిజెపి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శిగా పని చేశారు. అలాగే తిరుపతి, కర్నూలు, నంద్యాల, చిత్తూరు జిల్లాలకు ఇంచార్జ్ గా కూడా పని చేశారు. ఒకపక్క సిఆర్ఐటి విద్యాసంస్థల చైర్మన్గా ఉంటూ బిజెపిలో యాక్టివ్గ గా పనిచేస్తున్న కనుంపల్లి చిరంజీవి రెడ్డి ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు పి వి ఎన్ మాధవ్ రాష్ట్ర లీగల్ సెల్, ఎక్స్ సర్వీస్ మెన్ సెల్ తో పాటు 12 కమిటీలకు ఆయన కన్వీనర్ గా నియమించారు.తనను రాష్ట్ర కన్వీనర్ గా నియమించినందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, జాతీయ అధ్యక్షులు నడ్డా, బిజెపి దేశ నేతలకు, రాష్ట్ర అధ్యక్షులు పి వి ఎన్ మాధవకు కృతజ్ఞతలు తెలియజేశారు.

అలాగే తనకు ఈ పదవి రావడానికి సహకరించిన అనంతపురం జిల్లా బిజెపి నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. కనుంపల్లి చిరంజీవి రెడ్డి చేసిన సామాజిక సేవా కార్యక్రమాలు బిజెపి నేత సిఆర్ఐటి విద్యాసంస్థల చైర్మన్ కణంపల్లి చిరంజీవి రెడ్డి సామాజిక సేవా కార్యక్రమాల్లో ఎప్పుడు ముందుంటారు.

పేద విద్యార్థులకు సిఆర్ఐటి కళాశాలలో ఫీజు రాయితీ ఇస్తున్నారు. అలాగే కరోనా సమయంలో రెండు సంవత్సరాలపాటు అనంతపురం జిల్లాలో ప్రజలు ఇబ్బందులు పడుతున్న తరుణంలో అనంతపురం నగరంలో ప్రతి డివిజన్ కు వెళ్లి ప్రజలకు ఆహార ప్యాకెట్లు ఇవ్వడంతోపాటు వారికి శానిటైజర్లు, మాస్కులు పంపిణీ చేశారు. అలాగే బియ్యం ప్యాకెట్లు, కూరగాయలు, నిత్యావసర వస్తువులు అందజేశారు. ఇలా ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు కనుంపల్లి చిరంజీవి రెడ్డి చేస్తూ ముందుకు సాగుతున్నారు. సామాజిక దృక్పథం కలిగిన వ్యక్తిగా ప్రజల్లో గుర్తింపు పొందారు.

### స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో

# ప్రజలందరూ భాగస్వామ్యం కావాలి

**బాపట్ల - నవభూమి :** స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి పిలుపునిచ్చారు. శనివారం స్థానిక కలెక్టరేట్ లో నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి, శాసనస భ్యులు వేగేశన నరేంద్ర వర్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం పరిసరాల పరిశుభ్రత కోసం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని చేపట్టిందని ఆయన అన్నారు. కలెక్టరేట్ ప్రాంగణం 57 ఎకరాల మేర భూమి ఉందని ఈ ప్రాంతాన్ని అంతా కూడా శుభ్రం చేయ డానికి చర్యలు చేపట్టామని ఆయన చెప్పారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర దిశగా అనేక కార్యక్రమాలు చేపడుతున్నాయని అన్నారు. అక్టోబర్ 2 గాంధీ జయంతి సందర్భంగా స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని విస్తృతంగా చేపట్టిన సంస్థలకు అవార్డులు ప్రదానోత్సవం చేయడం జరుగు తుందని ఆయన చెప్పారు. జిల్లాలోని ప్రభుత్వ కార్యాల యాల్లో, పాఠశాలల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో, హాస్టల్లో స్వచ్ఛంద స్వర్ణాంధ్ర కార్యక్రమాలు చేపట్టాలని ఆయన చెప్పారు. స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం లో ఉత్తమ ప్రతిభ చూపిన వారికి రాష్ట్ర ప్రభుత్వం అవార్డులు ప్రధాన%శీ%చేయడం జరుగుతుందని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ వెంకటమురళి, శాసనసభ్యులు నరేంద్ర వర్మ మొక్కలు నాటారు .ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ప్రాంగణం మొత్తం వెయ్యి మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో బాపట్ల శాసన సభ్యులు వేగేసశన నరేంద్ర వర్మ, జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్ గౌడ్, జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి విజయమ్మ, జిల్లా రవాణాశాఖ అధికారి పరంధామ రెడ్డి, ఎక్సైజ్ శాఖఇ. ఎస్ వెంకటేశ్వరరావు, గృహనిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ వెంకటేశ్వర్రావు, జిల్లా ప్రణాళిక అధికారి షాలోమ్ రాజు, బాపట్ల రెవిన్యూ డివిజనల్ అధికారి బాపట్ల రెవిన్యూ డివిజనల్ అధికారి గ్లోరియా, మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.






## ఘనంగా మెగాస్టార్ పుట్టినరోజు వేడుకలు




**దెందులూరు ఆగస్టు 23 నవభూమి:** పద్మవిభూషణ్ మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. చిరంజీవి యువత ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పంపిణీ చేశారు , ఈ కార్యక్రమానికి ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి, ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, జనసేన నాయకులు నారా శేషు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు, వారు మాట్లాడుతూ చిరంజీవి అభిమానులను సేవాభావం వైపు నడిపి, సేవా కార్యక్రమాల ద్వారా అనేక మందికి రక్తదానం, నేత్రదానం చేశారన్నారు. అనంతరం పేదలకు అందానం చేశారు, ఎమ్మెల్యే చంటి స్వయంగా వడ్డించారు.ఈ కార్యక్రమంలో ఏలూరు చిరంజీవి ఫాన్స్ అధ్యక్షులు శానం శ్రీరామకృష్ణ చిరంజీవి ఫాన్స్ గౌరవ అధ్యక్షులు మారం హనుమంతరావు , సురేష్ మాస్టర్, పవన్, నవీన్ కుమార్, వాసు, పెద్దబాబు, నరేష్, జనసేన నాయకులు చిరంజీవి అభిమానులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**అద్దంకి, ఆగస్టు 23 (నవభూమి):** అద్దంకి పట్టణంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరగనుంది. ఎస్సీ వర్గీకరణ సాధించిన సందర్భంగా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా ప్రతి ఊరిలో జెండా ఆవిష్కరణలు కార్యక్రమం చేపట్టనున్నారు. అద్దంకి పట్టణ అంబేద్కర్ భవనం వద్ద నుండి ర్యాలీగా బయలుదేరి, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం కట్టకిందపాలెంలో ఆగస్టు 25న మధ్యాహ్నం 2 గంటలకు జెండా ఆవిష్కరణ జరగనుంది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ %ఁ% ఎం ఎస్ పి బాపట్ల జిల్లా ఇన్చార్జి మంద పెంచలయ్య మాదిగ, ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షుడు బుడంగుంట్ల లక్ష్మీనరసయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు దుద్దు వందనం మాదిగ హాజరవుతున్నారు. అలాగే నియోజకవర్గం, మండల ఇన్చార్జిలు, స్థానిక నాయకులు పాల్గొననున్నారు.అద్దంకి నియోజకవర్గం మాదిగలంతా ఈ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.

## దూపాడు జామియా మస్జీద్‌ను పరిశీలించిన ఇంచార్జ్ గూడూరి ఎలక్షన్ బాబు




**త్రిపురాంతకం, ఆగస్టు 23 (నవభూమి):** త్రిపురాంతకం మండలం దూపాడు గ్రామంలో జామియా మస్జీద్‌పై దుండగులు నిప్పు పెట్టిన ఘటనలో, యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు మసీదును పరిశీలించారు. మస్జీద్ మరమ్మతుల కోసం ఆయన రెండు లక్షల రూపాయల ఆర్థిక సహాయం ప్రకటించారు. ఆ మొత్తాన్ని స్వయంగా ముస్లిం మత పెద్దలకు అందజేశారు.మస్జీద్ ఘటనకు కారణమైన వారిని గుర్తించి కఠిన కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. సమాజంలో సెక్యులరిజం విలువలు నిలబెట్టుకోవాలని ఎరిక్షన్ బాబు పిలుపునిచ్చారు.గూడూరి ఎరిక్షన్ బాబు సెక్యులర్ విలువలను చాటిచెప్పారని, ఆయన సహాయానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపినట్లు దేవరాజుగట్టు గ్రామ ముస్లిం పెద్దలు సయ్యద్ ఖాజా మొహిద్దీన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మసీదు పెద్దలు పాల్గొన్నారు.

## గ్రామాల అభ్యున్నతే లక్ష్యంగా ప్రగతిబాట

### ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు

### పీఎం ఎజీవై నిధులు రూ.80 లక్షల మంజూరు

### సిసి రోడ్ల,డ్రైన్లు , మౌలిక వసతులకల్పన



**పర్చూరు, ఆగస్టు 23 (నవభూమి):** గ్రామాలను ప్రగతి బాటలో నిలపడమే లక్ష్యంగా అభివృద్ధి పనులు చేస్తున్నట్లు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. ప్రధానమంత్రి ఆదర్స్ గ్రామ యోజన (%ూహీూ౯%)లో భాగంగా పర్చూరు నియోజకవర్గం. లోని గ్రామాల అభివృద్ధి కోసం నిధులు కేటాయించినట్లు ఎమ్మెల్యే ఏలూరి తెలిపారు. ప్రధానమంత్రి ఆదర్స్ గ్రామ యోజన కింద 19 పనులకు మొత్తం రూ.80 లక్షలు మంజూరు చేస్తూ జిల్లా కలెక్టర్ వెంకటమురళి ఉత్తర్వులు జారీ చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. గ్రామాల ప్రగతి, సౌకర్యాల విస్తరణ, మౌలిక వసతుల బలోపేతం లక్ష్యంగా నిధులు విడుదల చేసినట్లు తెలిపారు. స్థానిక ప్రజలకు మరింత సౌలభ్యం కల్పించేలా సిసి రోడ్లు ,డ్రైన్లు, ఇతర మౌలిక వసతులు కల్పించేలా చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. అభివృద్ధి పనులు త్వరితగతిన ప్రారంభమయ్యేలా, నాణ్యతా ప్రమాణాలు పాటించాలని సంబంధిత శాఖల అధికారులను ఎమ్మెల్యే ఏలూరి ఆదేశించారు. పర్చూరు నియోజకవర్గంలో ఇంకొల్లు మండలంలో, భీమవరం గ్రామానికి 04 వర్క్ లకు, రూ.20 లక్షలు, యద్దనపూడి మండలంలో, యనమదల గ్రామానికి 06 వర్క్ లకు, రూ.20 లక్షలు,చిన్నగంజాం మండలంలో, సంతరావూరు గ్రామానికి 04 వర్క్ లకు, రూ.20 లక్షలు మంజూరు అయినట్టు తెలిపారు. ఈ నిధులతో సురక్షిత మంచినీరు, అంగన్వాడీ బిల్డింగ్ నిర్మాణం,పర్చూరు మండలంలో, దేవరపల్లి గ్రామానికి 05 వర్క్ లకు, రూ.20 లక్షలతో సిసి రోడ్లు, డ్రైన్ల నిర్మాణ పనులు చేపడుతున్నట్టు ఎమ్మెల్యే ఏలూరి తెలిపారు.

## పిఎన్ఎం మహిళా జూనియర్ కళాశాల వద్ద సీసీ కెమెరాలు,స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలి

**నెల్లూరు,ఆగస్టు 23,(నవభూమి):**నెల్లూరు నగరంలోని కోటమిట్ట ప్రాంతంలో జెండావీధి దగ్గర ఉన్న పిఎన్ఎం మహిళా జూనియర్ కళాశాల వద్ద వెంటనే సీసీ కెమెరాలు,స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేసి... మహిళా జూనియర్ కళాశాల విద్యార్థులకు రక్షణ కల్పించాలని ముస్లిం ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ జియా ఉల్ హక్ అధికారులను కోరారు.ఈ సందర్భంగా ముస్లిం ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ జియా ఉల్ హక్ మాట్లాడుతూ నెల్లూరు నగరంలోని జండా వీధిలో ఉన్న పిఎన్ఎమ్ మహిళా జూనియర్ కళాశాల వద్ద ఉన్న సీసీ కెమెరాలను అల్లరి మూకలు పగలగొట్టడం జరిగిందని.. ఆ ప్రాంతంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని ఇటీవల జిల్లా కలెక్టర్ కు,నగర కమిషనర్‌కి ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు.నగర కమిషనర్ వెంటనే స్పందించి కార్పొరేషన్ ఇంజనీరింగ్ సెక్షన్ అధికారులకు ఆదేశించడంతో అధికారులు ఈ ప్రాంతానికి విచ్చేసి.. సీసీ కెమెరా,స్పీడ్ బ్రేకర్ల ఏర్పాట్లను పరిశీలించడం జరిగిందన్నారు.వెంటనే స్పందించి అధికారులు ఆదేశించిన నెల్లూరు నగర కమిషనర్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ ప్రాంతంలో సీసీ కెమెరాలు,స్పీడ్ బ్రేకర్లు లేకపోవడం వలన అల్లరి మూకలు రాష్ డ్రైవింగ్ చేస్తూ.. ఆ సమయంలో అటువైపు నడిచి వెళ్లే విద్యార్థులపై, స్థానిక ప్రజలపై ప్రమాదాలు చేసిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి అన్నారు.ఈ ప్రాంతంలో సీసీ కెమెరాలు,స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేసి.. అల్లరి ముక్కల నుంచి పిఎన్ఎమ్ స్కూల్ విద్యార్థినులకు,స్థానిక ప్రజలకు రక్షణ కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో షేక్ షాకీర్,సుఫియాన్, పిఎన్ఎమ్ స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.



## స్వచ్ఛ ఆంధ్ర...స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాలు గ్రామాల పరిశుభ్రతకు ఉపయోగకరం

### ఎంపీటీసీ సభ్యులు తాండ్ర సాంబశివరావు




**బాపట్ల – నవభూమి :** బాపట్ల జిల్లా కర్లపాలెం మండలం లోని కొత్త నందాయ పాలెం గ్రామంలో జరిగిన స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో సర్పంచ్ ఆట్ల వెంకటేశ్వరమ్మ అయ్యప్ప రెడ్డి తో కలిసి పాల్గొని పరిసరాల పరిశుభ్రత గురించి తెలియ జేసిన ఆ సెగ్మెంట్ ఎంపీటీసీ సభ్యులు తాండ్ర సాంబశివరావు. కార్యక్రమంలో ఎంపీటీసీ తాండ్ర మాట్లాడుతూ, స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాలలో భాగంగా, ఈ నెలలో మాన్సూన్ హైజీన్ పేరుతో మలేరియా, డెంగ్యూ లాంటి ప్రమాదకర వ్యాధులకు కారణమైన దోమల నివారణ కు తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి గ్రామస్తులకు వివరించి తగు జాగ్రత్తలు తీసుకోవాలి అని సూచించారు. గ్రామంలో గుంటలు ఏర్పడటం వలన నీటి నిల్వలు ఎక్కువగా ఉన్న ప్రాంతాలలో సచివాలయం , ఏ ఎన్ ఎం లు, ఆశా వర్కర్ల ద్వారా దోమల నియంత్రణకు మందులు పిచికారి చేయించారు. ప్రభుత్వం చేపడుతున్న స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాలలో ప్రజలు కూడా భాగస్వాములై గ్రామాల అభివృద్ధికి తోడ్పడాలి అని ఎంపీటీసీ తాండ్ర సాంబశివరావు పిలుపునిచ్చారు.కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మురళి రెడ్డి, సచివాయం సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ కళాశాలలో ప్రకాశం పంతులు జయంతి వేడుకలు



**బాపట్ల – నవభూమి :** నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి, సైమన్ కమీషన్ కు ఎదురొడ్డి బ్రిటిష్ వారిని ధీరోదాత్తంగా ఎదుర్కొనడమే కాకుండా స్వాతంత్ర్య సముపార్జనలో ప్రముఖ పాత్రను వహించిన తెలుగు బిడ్డ ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు పోరాట పటిమ, ఆత్మ నిర్భరత యువతకు ఆదర్శనీయమని బాపట్ల వ్యవసాయ కళాశాల అసోసియేట్ డాక్టర్ పి. ప్రసూన రాణి అన్నారు. బాపట్ల వ్యవసాయ కళాశాలలో జరిగిన టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆమె విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ నిరుపేద కుటుంబంలో పుట్టి వారాలు చేసుకుంటూ జీవిస్తూ ఆయన న్యాయవాద విద్యను అభ్యసించి, ప్రముఖ న్యాయవాదిగా పేరు గడించారని, పిరికితనం మరణంతో సమానమని, సమస్య ఎంత కఠినమైనదైనా దానిని ధైర్యంతో ఎదుర్కొన్న నాడే విజయం సిద్ధిస్తుందని నిరూపించారన్నారు. ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధకుడుగా పోరాడి రాష్ట్రాన్ని సాధించడమే కాకుండా ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా నిరుపమానమైన సేవలు అందించారన్నారు. పరిపాలనలో విధాన నిర్ణయాలను తీసుకొనడంలో ఆయన చూపించిన పారదర్శకత, వేగం విద్యార్థి లోకాన్ని ఉత్తేజితులను చేశాయన్నారు. తొలుత ప్రకాశం పంతులు చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సమాజంపై అవగాహన పెంచుకుందాం

### గిరిజనులతో ముఖాముఖిలో స్రవంతి జయవర్ధన్

**నెల్లూరు,ఆగస్టు 23,(నవభూమి)::** నెల్లూరు జిల్లా,అల్లూరు మండల పరిధిలోని చింతగుంట గిరిజన కాలనీ లో గిరిజన కుటుంబాలతో స్రవంతి జయవర్ధన్ ముఖాముఖి నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా స్రవంతిజయవర్ధన్ మాట్లాడుతూ సమాజం పట్ల అవగాహన ప్రభుత్వ పథకాలు ,అవకాశాల పట్ల అవగాహన పెంపొందించుకోవాలని,ప్రతి పిల్లవాడిని కూడా బడికి పంపించడం,క్రీడల పట్ల,ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించడం,అన్ని రంగాల్లో కూడా రాణించే విధంగా చిన్నతనం నుంచే పిల్లల్ని ప్రోత్సహించడం తల్లిదండ్రుల బాధ్యత అన్నారు. గిరిజనులలో ప్రతిభావంతులను బయటకు తీసుకొనిరావాలని,వ్యాసరాచన పోటిలను,క్రికెట్ పోటీలను నిర్వహించాం,భవిష్యత్ లో మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు.ఎవరికి ఎప్పుడు ఏ అవసరం ఉన్నా తనను సంప్రదిస్తే.. తమకు ఒక కుటుంబ సభ్యుడిగా ఉంటానని వారికి భరోసా కల్పించారు.తమ గ్రామానికి వచ్చి తమ సమస్యలు తెలుసుకున్నందుకు స్థానిక గిరిజనులు సంతోషం వ్యక్తం చేసారు.





# ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

- సింగల్ యూజ్ ప్లాస్టిక్ ను దుకాణదారులు అమ్మితే కఠిన చర్యలు
- నగరపాలక సంస్థ కమిషనర్ బాలస్వామి



**అనంతపురం ఆగస్టు 23 నవభూమి:**ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మించడానికి ప్రజలంతా సహకరించాలని ప్లాస్టిక్ కవర్లు వాడడం వల్ల ప్రజలు అనేక జబ్బులకు గురి అవుతున్నారు. అనంతపురం నగరంలో దుకాణదారులు సింగల్ యూజ్ కవర్లు అమ్మకాలు జరిపితే కఠిన చర్యలు తప్పవని అనంతపురం నగరపాలక సంస్థ కమిషనర్ బాలస్వామి దుకాణదారుల యజమానులను హెచ్చరించారు. అనంతపురం నగరంలో నగర పాలక సంస్థ కార్యాలయంలో ప్లాస్టిక్ నివారణపై దుకాణదారుల యాజమాన్లతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ బాలస్వామి మాట్లాడుతూ రాష్ట్రంలో 17 కార్పొరేషన్లు లో సింగల్ యూజ్ ప్లాస్టిక్ కవర్లు అక్టోబర్ రెండవ తేదీలోగా అమ్మకాలు నిలుపుదల చేయకపోతే కఠిన చర్యలు ఉంటాయని రాష్ట్ర ప్రభుత్వం తెలియజేయడం జరిగిందన్నారు. అందులో భాగంగా అనంతపురం నగరంలో ప్లాస్టిక్ అమ్మే వ్యాపారులు సింగల్ యూజ్ ప్లాస్టిక్ కవర్లను ఇకనుంచి అమ్మకూడదని అన్నారు. ప్లాస్టిక్ అమ్మకాలు జరిపితే అలాంటి వారిపై జరిమానా విధించబడును అని సూచించారు. జిల్లాలో కూడా పలుచోట్ల సింగిల్ ప్లాస్టిక్ కవర్ అమ్మకాలు జరుగుతున్నాయని అన్నారు. ఇటీవల ఆగస్టు 15న పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ప్లాస్టిక్ నిషేధించాలంటూ వాడ రాదంటూ శకటాలతో ప్రజలకు అవగాహన కల్పించారన్నారు. మహిళా సంఘాలతో స్వచ్ఛంద సంస్థల ద్వారా ప్లాస్టిక్ వాడడం వల్ల కలిగే నష్టాల గురించి ప్రజలకు వివరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ అధికారులు వ్యాపారస్తులు పాల్గొన్నారు.

### నేటి సమాజానికి టంగుటూరి ప్రకాశం పంతులు

# మార్గదర్శకంగా నిలిచారు




**బాపట్ల – నవభూమి:**నేటి సమాజానికి టంగుటూరి ప్రకాశం పంతులు మార్గదర్శకంగా నిలిచారని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. టంగుటూరి ప్రకాశం పంతులు 153వ జయంతి వేడుకలు స్థానిక కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాల్లో శనివారం జరిగాయి. ఏర్పాటుచేసిన ప్రకాశం పంతులు చిత్రపటానికి జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి, బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ కలిసి పుష్పమాలలతో ఘనంగా నివాళులర్పించారు.స్వాతంత్రం కోసం బ్రిటిష్ వారి తుపాకులకు ఎదురొడ్డి గుండె చూపిన ధైర్యశాలి ప్రకాశం పంతులు సేవలు అనుసరణీయమని కలెక్టర్ అన్నారు. అత్యంత పేదరిక కుటుంబంలో జన్మించిన ప్రకాశం పంతులు బంధువుల ఇంట్లో ఉండి చదువుకున్నారని తెలిపారు. ఆయన తెలివితేటలను గుర్తించిన ఉపాధ్యాయుడు పాత పాటు రాజమండ్రి కి తీసుకువెళ్లారన్నారు. ప్రకాశం పంతులకు చదువుకునే అవకాశం కల్పించడంతో ఉన్నతంగా ఎదిగారన్నారు. బ్రిటిష్ కాలంలో మొదట మున్సిపల్ చైర్మన్ గాను పనిచేశారని, తర్వాత న్యాయవాదిగా వృత్తిని కొనసాగించారన్నారు. బ్రిటిష్ కాలంలో న్యాయవాదిగా పనిచేయడం గొప్ప విషయం అన్నారు. అలాంటి వృత్తిని తృణప్రాయంగా వదిలి, ఇంటి నుండి కట్టుబట్టలతో స్వాతంత్ర ఉద్యమంలోకి చేరడం, స్వాతంత్రం సాధించేవరకు ఉద్యమంలో భాగస్వాములయ్యారన్నారు. స్వాతంత్ర్య ఉద్యమం జరిగే సమయంలో సైమన్ కమిషన్ వచ్చినప్పుడు బ్రిటిష్ తూటాలకు ఎదురుగా రొమ్ము విరిచి నిలిచిన గొప్ప ధైర్యశాలిగా ఆంధ్ర కేసరి చరిత్రలో నిలిచిపోయారన్నారు. దేశంలో ఎవరు చేయలేనంత గొప్ప సాహసం చేశారని, స్వాతంత్రం వచ్చిన తర్వాత ఆంధ్ర రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రిగా రెండున్నర సంవత్సరాలు పనిచేశారన్నారు. ప్రజలకు విశేష సేవలు అందించారని తెలిపారు. ఆయన ధైర్యం, సాహసం, నిజాయితీ, స్ఫూర్తి, నేటి తరానికి మార్గదర్శి అని వర్ణించారు. టంగుటూరి ప్రకాశం పంతులు యువతరానికి స్ఫూర్తిగా నిలిచారని బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ తెలిపారు. ఆయన స్ఫూర్తితో స్వాతంత్ర ఫలాలు అట్టడుగునున్న ప్రజలందరికీ అందేలా ప్రభుత్వ ఉద్యోగులు పనిచేయాలన్నారు. ప్రకాశం పంతులు ప్రజలలో చెరగని ముద్ర వేసుకున్నారని గుర్తు చేశారు. చరిత్రలో చిరస్థాయిగా నిలిచిన ప్రకాశం పంతులు జయంతి కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జి సంయుక్త కలెక్టర్, డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్, బాపట్ల ఆర్డిఓ పి గ్లోరియా, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్య రహిత సమాజ స్థాపన విద్యార్థుల ధ్యేయం కావాలి




**బాపట్ల – నవభూమి :** విద్యార్థులు విద్యతోపాటు సమాజాభివృద్ధి పట్ల కూడా దృష్టి సారించాలని, తమ శక్తియుక్తులను మేధా సంపత్తిని మాదకద్రవ్య నియంత్రణకు కూడా ఉపయోగించాలని తద్వారా ఆధునిక సమాజ నిర్మాతలుగా వాళ్ళు రాణించాలని బాపట్ల పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాంబాబు అన్నారు. వ్యవసాయ కళాశాలలో ఈగల్ టీమ్, ఎన్.ఎస్.ఎస్. ఆధ్వర్యంలో జరిగిన మాదకద్రవ్యాల వినియోగం మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలపై నిర్వహించబడిన అవగాహన సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్న బాపట్ల పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాంబాబు మాట్లాడుతూ సరదాగా ప్రారంభమైన మత్తుమందుల అలవాటు వ్యసనంగా మారటానికి ఎంతో కాలం పట్టదని అందువల్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని హితవు పలికారు. గంజాయి, గుడుంబా వంటి డ్రగ్స్ కు ఒక్కసారి అలవాటు పడితే ఆ విష వలయం నుంచి బయటపడటం చాలా కష్టమని తెలిపారు. అంతేకాకుండా ఈ డ్రగ్స్ సేవించిన వారికి కఠిన శిక్షలు కూడా విధించబడతాయని తద్వారా వారి భవిష్యత్తును వారే నాశనం చేసుకున్న వారవుతారని హెచ్చరించారు. డ్రగ్స్ నివారణ సహాయం కొరకు 1972 టోల్ ఫ్రీ నెంబరును సంప్రదించ వలసిందిగా తెలిపారు. ఈ సదస్సుకు అధ్యక్షత వహించిన వ్యవసాయ కళాశాల అసోసియేట్ డాక్టర్ పి.ప్రసూన రాణి మాట్లాడుతూ తమ బంగారు భవిష్యత్తును నిర్దేశించుకునే వయస్సులో విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని తల్లిదండ్రులకు మంచి పేరు తెచ్చి పెట్టాలన్నారు. మాదకద్రవ్యాలకు అలవాటు పడితే మానసిక వికలాంగులయ్యే ప్రమాదం ఉందని ఆ అలవాటు ప్రాణాంతకం అని కూడా ఆమె హెచ్చరించారు. తమ పరిసర ప్రాంతాలలో ఇటువంటి మత్తు పదార్థాలకు సంబంధించిన సంఘటనలు ఎదురైనప్పుడు పోలీసువారికి సమాచారం అందించవలసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాపట్ల ఈగల్ టీం సభ్యులు దుర్గాప్రసాద్, సతీష్, వ్యవసాయ కళాశాల ఎన్.ఎస్.ఎస్.ప్రోగ్రాం అధికారులు డా.ఎం.రమాదేవి డా.సి.సంధ్యారాణి, డా. బి. రవీంద్రారెడ్డి, డా. అబ్దుల్ సలాం, డా.జి.వినయ్ కుమార్, డా. విజయకుమార్, ఎన్.సి.సి.క్యాడెట్లు, ఎన్.ఎస్.ఎస్.వాలంటీర్లు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రణాళికాబద్ధంగా వినాయక నిమజ్జన ఏర్పాట్లు పూర్తి చేయండి

- అభివృద్ధి పనుల విషయంలో అలసత్వం వద్దు
- నెల్లూరు నగర మేయర్ స్రవంతి జయవర్ధన్

**నెల్లూరు,ఆగస్టు 23,(నవభూమి)::**వినాయక చవితి పండుగ సందర్భంగా నగర వ్యాప్తంగా ఏర్పాటు చేయనున్న వినాయక విగ్రహాల నిమజ్జనానికి విచ్చేసే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా కార్పొరేషన్ ఆధ్వర్యంలో ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని నగర పాలక సంస్థ మేయర్ స్రవంతి జయవర్ధన్ అధికారులను ఆదేశించారు.కార్పొరేషన్ కార్యాలయం మేయర్ చాంబర్లో నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిపై ఇంజనీరింగ్ విభాగం అధికారులతో సమీక్ష సమావేశాన్ని శనివారం నిర్వహించారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగరవ్యాప్తంగా జరుగుతున్న అభివృద్ధి పనుల విషయంలో అలసత్వం వహించరాదని, నిర్ణీత సమయంలోగా పనులన్నీ నాణ్యతతో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు, కాంట్రాక్టర్లు ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకొని కౌన్సిల్ సమావేశంలో ప్రతిపాదించిన అన్ని అభివృద్ధి పనులను పూర్తి చేయాలని ఆదేశించారు.రానున్న వినాయక చవితి పండుగ సందర్భంగా స్థానిక ఇరుకళల పరమేశ్వరి ఆలయం సమీపంలోని గణేష్ నిమజ్జనం ఘాట్, పెన్నా బ్యారేజీ తిక్కన పార్కు వద్ద నిమజ్జనం కోసం పనులను వేగవంతం చేయాలని మేయర్ సూచించారు.అదే విధంగా వర్షాల నేపథ్యంలో నగరవ్యాప్తంగా లోతట్టు ముంపు ప్రాంతాలను గుర్తించి ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అధికారులను మేయర్ సూచించారు. భారీ వర్షాలకు అండర్ బ్రిడ్జి ప్రాంతాలలో వర్షపు నీరు చేరి రవాణాకు అడ్డంకిగా మారకుండా అప్రమత్తంగా ఉండి అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది విధులను నిర్వర్తించాలని ఆదేశించారు. వర్షాకాలంలో త్రాగునీరు కలుషితం కాకుండా అన్ని ప్రాంతాలలో స్వచ్ఛమైన తాగునీరు సరఫరా అయ్యేలా ఎప్పటికప్పుడు తాగునీటి క్వాలిటీ చెక్ చేయాలని సూచించారు.ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రతి సోమవారం అందుకునే విజ్ఞప్తులను నిర్దేశించిన గడువు లోపల పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం అందించాలని సూచించారు.నగర వ్యాప్తంగా అన్ని ప్రధాన మార్గాలలో ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటుకు ప్రతిపాదనలు చేసి 1½ సంవత్సరం కావస్తున్న పనులు ప్రారంభించకపోవడం,15వ ఆర్థిక సంఘం నిధుల వినియోగానికి చేయవలసిన ప్రతిపాదనల ఆలస్యంపై మేయర్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం లో ఎస్.ఈ రామ్ మోహన్ రావు,ఈఈలు,డీఈ లు,ఏఈలు,సూపరింటెండెంట్ ,పబ్లిక్ హెల్త్ ఎస్.ఈ ,డీఈ,సిబ్బంది పాల్గొన్నారు.



## ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి వేడుకలు

### మున్సిపల్ కమిషనర్ జి.రఘునాథ రెడ్డి



**బాపట్ల – నవభూమి :** పురపాలక సంఘ కార్యాలయము లో శనివారం ఉదయం ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా ఆ మహనీయునికి మున్సిపల్ కమీషనర్ జి.రఘునాథ రెడ్డి ఘనంగా పూల మాలలతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు ప్రజల ఆవేశానికి ప్రతీక అని,తెలుగువాడి ధైర్య సాహసాలకు ప్రతినిధి, తెల్లవాడి తుపాకీకి గుండెను ఎదురొడ్డి నిలిచిన ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు అని మున్సిపల్ కమిషనర్ జి రఘునాథ్ రెడ్డి కొనియాడారు.ఈ కార్యక్రమంలో మునిసిపల్ ఇంజనీర్ ఎస్.ఎస్.అర్. కృష్ణారెడ్డి ,మేనేజర్ పి.లక్ష్మయ్య ,రెవెన్యూ అధికారి అబ్దుల్ జబ్బార్, పురపాలక సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

## పెదకడిమిలో రైతులకు అవగాహన కార్యక్రమం





**దెందులూరు ఆగస్టు 23 నవభూమి:** పెదవేగి మండలంలోని పెద్దకడిమి గ్రామం పరిధిలో జీవన ఎరువుల వాడకం పై రైతులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది.ఈ కార్యక్రమానికి ఏవో డిఆర్సి ఉష మహాజరు కావడం జరిగినది అధిక రసానికి ఎరువులు వాడటం వల్ల భూమి యొక్క ఆరోగ్యం దెబ్బతింటుందని మరియు భూమిలో ఉన్న సహజ సిద్ధమైన పంట కు ఉపయోగపడే సూక్ష్మజీవులు చనిపోతాయని రైతులకు తెలియజేయడం జరిగింది అలాగే విచ్చలవిడిగా పురుగు మందులు పంటపై స్ప్రే చేయడం వల్ల ప్రజల ఆరోగ్యం దెబ్బతింటుందని రైతులకు తెలియజేయడం జరిగింది.రైతులకు జీవన ఎరువులు 100% సబ్సిడీతో ఇవ్వడం జరిగింది మరియు అలాగే అపరాల పంటల వల్ల తక్కువ కాలంలో ఎక్కువ దిగుబడి ఎక్కువ ఎక్కువ లాభం కలుగుతుందని రైతులకు తెలియజేసి పంట మార్పిడి ద్వారా తెగుళ్లు పురుగులను రాకుండా పంటను కాపాడుకోవచ్చు అని రైతులకు తెలియజేయడం జరిగింది అలాగే 100% సబ్సిడీతో మినుములు విత్తనాలు రైతులకు ఇవ్వడం జరిగింది తెలిపారు.

## ఎరువుల దుకాణాల్లో అధికారుల తనిఖీలు

### అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తే కఠిన చర్యలు



**మాడుగుల ఆగస్టు 24 నవభూమి:** మండల కేంద్రం మాడుగుల లో స్థానిక ఎరువుల దుకాణాల్లో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్స్ అధికారులు శనివారం తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.నిర్ణీత ధరలకే ఎరువుల అమ్మకాలు చేపట్టాలని సూచించారు.అలాగే ఎరువుల దుకాణాల్లో రికార్డులు , ఎరువుల నిల్వ , ధరల పట్టికలను పరిశీలించారు.ఈ కార్యక్రమం లో తహసీల్దార్ కె.రమాదేవి , ఎస్ఐ.నారాయణ రావు , ఏవో గోపాలరావు , వ్యవసాయ అధికారి ఎమ్.అనసూయ ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన ప్రధానోపాధ్యాయునిగా బాధ్యతల స్వీకరణ

**మహాముత్తారం ఆగస్టు23 నవభూమి:** మహాముతారం మండలం మీనాజీపేట ఉన్నత పాఠశాలలో నూతన ప్రధానోపాధ్యాయులుగా వి. సతీష్ ప్రకాష్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. మీనాజీపేట ఉన్నత పాఠశాల పూర్వపు ప్రధానోపాధ్యాయురాలు బి. సుమలత మరియు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.సంతోష్ బాబు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పుష్ప గుచ్ఛమిచ్చి శాలువాతో సన్మానించారు. నూతన ప్రధానోపాధ్యాయులు వి. సతీష్ ప్రకాష్ మాట్లాడుతూ.. మీనాజీపేట కాంప్లెక్స్ పరిధిలోని పాఠశాలలు మరియు మీనాజీపేట హైస్కూల్ ను విద్యా ప్రమాణాలలో అభివృద్ధి పథంలో ముందు ఉండే విధంగా కృషి చేస్తాను అని తెలియజేశారు.





## ఇళ్ల నిర్మాణాలపై దృష్టి పెట్టాలి: జిల్లా కలెక్టర్

**అనంతపురం, ఆగస్టు 23 నవభూమి:** ఇళ్ల నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆదేశించారు. శనివారం సాయంత్రం అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో హౌసింగ్ శాఖ పరిధిలో హౌసింగ్ అధికారులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, వార్డు అమినిటీ సెక్రటరీలతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి మీరు ఇల్లు నిర్మించిన స్టేజి వరకు మీకు బిల్లులు త్వరగా అందుతున్నాయా లేదా, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు / వార్డ్ అమినిటీ సెక్రటరీలు మీకు అందుబాటు లో ఉండి గృహ నిర్మాణం సమయంలో సహాయ సహకారాలు అందించుచున్నారా, ఇంటి బిల్లుల మంజూరులో అధికారులు మీకు ఏమైనా ఇబ్బంది పెట్టుచున్నారా అంటూ కాల్స్ ద్వారా ఫీడ్బ్యాక్ తీసుకోవడం జరుగుతోందన్నారు. లబ్ధిదారులతో మాట్లాడేటప్పుడు జాగ్రత్తగా మాట్లాడాలని ఇంజనీరింగ్ అసిస్టెంట్లు / వార్డ్ అమినిటీ సెక్రటరీలకు సూచించారు. అధికారుల ప్రవర్తన సక్రమంగా ఉండాలని, హౌసింగ్ కార్యక్రమాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలని, కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. హౌసింగ్ పిడి నుంచి డిఈ, ఏఈలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు / వార్డ్ అమినిటీ సెక్రటరీలు ఐడి కార్డులు ధరించాలని, దీనిని అలవాటు చేసుకోవాలన్నారు. పిల్ల నిర్మాణాల్లో ఏమైనా సమస్యలు ఉంటే హౌసింగ్ పీడీ దృష్టికి తీసుకురావాలని, హౌసింగ్ పీడీ ఆ సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో హౌసింగ్ పిడి శైలజ, డిఈ విజయభాస్కరరావు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు / వార్డ్ అమినిటీ సెక్రటరీలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వ్యర్థాలతో ప్రమాదం

### వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పి. ప్రసూన రాణి






**బాపట్ల – నవభూమి :** ప్లాస్టిక్ క్యారీ బ్యాగులను, ప్లాస్టిక్ వస్తువులను విచ్చలవిడిగా వాడటం వలన వాతావరణ సమతుల్యం దెబ్బతింటుందని బాపట్ల వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పి. ప్రసూన రాణి అన్నారు. ప్లాస్టిక్ వాడకం వల్ల ప్రజల ఆరోగ్యం, పర్యావరణంపై కలిగే ప్రభావాలపై అవగాహన ర్యాలీని నిర్వహించారు. వ్యవసాయ కళాశాలలో ప్రారంభిస్తూ వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పి. ప్రసూన రాణి మాట్లాడుతూ గాలి, నీరు, మట్టి ప్లాస్టిక్ వ్యర్థాల వలన కలుషితం అవుతున్నాయని తద్వారా ప్రజల ఆరోగ్యం దెబ్బతింటుందన్నారు. ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాల ద్వారా విషవాయువులు వెలువడి వాతావరణ కాలుష్యం రోజురోజుకీ పెరిగిపోతుందని, ప్లాస్టిక్ వ్యర్థాలు భూమి లోపల నిలిచిపోవడం వల్ల నేల కాలుష్యం కూడా పెరిగిపోతుందని దీనివల్ల పర్యావరణానికి హాని కలగటమే కాక ప్రజారోగ్యం దెబ్బతింటుందన్నారు. పర్యావరణానికి పెను సవాలుగా మారిన ఈ ప్లాస్టిక్ వినియోగాన్ని ప్రజలు తగ్గించుకునేందుకు అవగాహన కల్పించేందుకై వ్యవసాయ కళాశాల విద్యార్థులచే పట్టణ వీధులలో ర్యాలీని నిర్వహిస్తున్నట్లు వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పి. ప్రసూన రాణి తెలిపారు. ప్లాస్టిక్ కు ప్రత్యామ్నాయంగా గుడ్డ సంచులను జనపనార సంచులను వాడవలసిందిగా డాక్టర్ పి. ప్రసూన రాణి కోరారు. విద్యార్థులు "ప్లాస్టిక్ ని నిర్మూలిద్దాం పర్యావరణాన్ని పరిరక్షిద్దాం" అని ప్రకార్డులను చేతపట్టుకుని నిర్వహించిన ఈ ర్యాలీ వ్యవసాయ కళాశాల నుంచి గడియార స్తంభం సెంటర్ మీదుగా పాత బస్టాండ్ సెంటర్ వరకు ఎంతో ఆసక్తికరంగా జరిగింది. పాత బస్టాండ్ సెంటర్లో విద్యార్థులు మానవహారంగా ఏర్పడి ప్లాస్టిక్ భూతాన్ని తరిమికొడదాం అంటూ నినాదాలు ఇచ్చారు. కళాశాల ఎన్.ఎస్.ఎస్. విభాగం నిర్వహణలో నిర్వహించిన ఈ ర్యాలీలో జాతీయ సేవా పథకం ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ ఎం. రమాదేవి, డాక్టర్ సి. సంధ్యారాణి, డాక్టర్ బి. రవీంద్రారెడ్డి, డాక్టర్ అబ్దుల్ సలీం, డాక్టర్ జి. వినయ్ కుమార్, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## స్వామిత్వ సర్వే పనులను అధికారులు శరవేగంగా పూర్తి చెయ్యాలి

### జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి

**బాపట్ల – నవభూమి :**స్వామిత్వ సర్వే పనులను అధికారులు శరవేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి ఆదేశించారు. స్వామిత్వ సర్వే, పి 4 అమలు, ప్రభుత్వ సేవలపై ప్రజాభిప్రాయం వంటి అంశాలపై డివిజన్ మండల స్థాయి అధికారులతో శనివారం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి ఆయన వీక్షణ సమావేశం ద్వారా మాట్లాడారు. స్వామిత్వ సర్వేలో డ్రోన్ చిత్రాలను పిపిఎం ఆధారంగా కొలతలు సరి చూడాలని జిల్లా కలెక్టర్ చెప్పారు. స్వామిత్వ సర్వేలో ఎలాంటి సాంకేతిక సమస్యలు రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. సర్వేలో ఎదురయ్యే సాంకేతిక సమస్యలను క్యూజిఐఎ సాఫ్ట్ వేర్ అనుసంధానంతో పరిష్కరించాలన్నారు. డ్రోన్ సర్వే, సర్వేర్లతో చేపట్టే ఫిజికల్ సర్వేలో తారతమ్యాలు లేకుండా చూడాలన్నారు. ప్రజల నుంచి వచ్చే అభ్యంతరాలను పరిశీలించి, పరిష్కార మార్గం చూపాలన్నారు. పంచాయతీ, రెవెన్యూ అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. చీరాల, వేటపాలెం, ఇంకొల్లు, చిన్నగంజాం, రేపల్లె, కర్లపాలెం, పి.వి పాలెం, పర్చూరు, మార్టూరు, చెరుకుపల్లి, రేపల్లె, నగరం, చుండూరు మండలాల్లో స్వామిత్వ సర్వే ఆశించిన స్థాయిలో జరగడంలేదని అసహనం వ్యక్తం చేశారు. ఆ ప్రాంతాలలో సిబ్బంది పనితీరు మార్చుకోకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. సర్వే పురోగతికి డి ఎల్ డి ఓలు బాధ్యులని స్పష్టం చేశారు. స్వామిత్వ సర్వేపై ప్రతిరోజు మండల స్థాయిలో సమీక్షలు జరగాలన్నారు. పర్యాటక దినోత్సవాన్ని వైభవంగా జరపడానికి అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వెంకట మురళి చెప్పారు. జిల్లాలో సూర్యలంక బీచ్ లో బీచ్ ఫెస్టివల్ ఘనంగా నిర్వహిస్తున్న విషయాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు. పర్యాటక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడానికి ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. పి 4 అమలులో బంగారు కుటుంబాలకు ఎలా సహాయక చర్యలు చేపట్టాలో మార్గదర్శిలకు అవగాహన కల్పించాలన్నారు. అమలులో పురోగతి కనిపించాలన్నారు. ప్రభుత్వ సేవలు ప్రజా స్పందనపై వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. ప్రజలకు మంచి సేవలు అందించడానికి ప్రభుత్వ ఉద్యోగులు స్ఫూర్తితో పని చేయాలన్నారు. ఈ సమావేశంలో ఇంచార్జి సంయుక్త కలెక్టర్, డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్, సర్వే ల్యాండ్స్ రికార్డ్స్ ఏడి కనక ప్రసాద్, ఆర్డీవోలు, మండల స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



### పంట నష్టపరిహారం,ఇన్ పుట్ సబ్సిడీ ఇవ్వడంలో

# చంద్రబాబు సర్కార్ వైఫల్యం

- యూరియా కోసం రైతులు పడుతున్న ఇబ్బందులు ముఖ్యమంత్రికి పట్టవా
- యూరియా బ్లాక్ మార్కెట్లో తరలి వెళ్లాయి




**అనంతపురం ఆగస్టు 23 నవభూమి బ్యూరో:** అనంతపురం నగరంలో రెండో రోడ్డులో వైసిపి కార్యాలయంలో అనంతపురం జిల్లా వైసిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే అనంత వెంకట్రామిరెడ్డి విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే వైసిపి అధ్యక్షులు అనంత వెంకట్రాంరెడ్డి కామెంట్స్ ఇలా ఉన్నాయి.టీడీపీ కూటమి పాలనలో ఎరువుల మాఫియా విజృంభిస్తోంది.ఇన్నాళ్లు.. ల్యాండ్ మాఫియా, శాండ్ మాఫియా, లిక్కర్ మాఫియా చూశాం.ఇప్పుడు ఎరువుల మాఫియా ను చూస్తున్నాం.ఎరువుల మాఫియా వెనుక టీడీపీ నేతల హస్తం.కేంద్రం నుంచి వచ్చిన యూరియా డీఏపీ వంటి ఎరువులు బ్లాక్ మార్కెట్ కు తరలివెళ్లాయి.యూరియా సరఫరా లో ముఖ్యమంత్రి చంద్రబాబు పూర్తిగా విఫలం.యూరియా కోసం రైతులు పడుతున్న ఇబ్బందులు చంద్రబాబు కు పట్టవా?.పంటల సాగు సమయం లో యూరియా, డీఏపీ డిమాండ్ ఉంటుందన్న విషయం సీఎం చంద్రబాబు కు తెలియదా? ఎరువులు బ్లాక్ మార్కెట్ తరలివెళ్లాయి... బహిరంగ మార్కెట్లో అధిక ధరలకు విక్రయిస్తున్నారు. కేంద్రం నుంచి వచ్చిన యూరియా, డీఏపీ వంటి ఎరువులు ఎక్కడికెళ్లాయి?బ్లాక్ మార్కెట్ కు తరలించిన వారెవరు?చంద్రబాబు సర్కార్ ప్రేక్షక పాత్ర వహిస్తోంది.డిస్ట్రిబ్యూటర్ల నుంచి నేరుగా బ్లాక్ మార్కెట్ కు యూరియా తరలివెళ్తోంది ముఖ్యమంత్రి, వ్యవసాయ శాఖ మంత్రి ఎందుకు సమీక్ష జరపలేదు.వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హయాంలో రైతులకు పుష్కలంగా ఎరువులు అందేవి.వైఎస్ జగన్ హయాంలో పంట నష్ట పరిహారం ఏ సీజనుకా సీజన్ లో వచ్చేది.పంటనష్ట పరిహారం, ఇన్ పుట్ సబ్సిడీ, ఇన్సూరెన్స్ ఇవ్వడం లో చంద్రబాబు సర్కార్ విఫలం అయిందని మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి విమర్శించారు.

# లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరం






**అనంతపురం, ఆగస్టు 23 నవభూమి:** అనంతపురం ఆర్డీవో కార్యాలయంలో శనివారం ఆర్డీఓ కేశవ నాయుడు అధ్యక్షతన గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టం డివిజనల్ స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ అర్హత లేని డాక్టర్లు వైద్యం అందించడం ద్వారా కూడా మరణాలు జరగడానికి కారణం అవుతున్నారని, అలాంటి వారిని గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. వీరిపై సరైన శిక్షలు వేయాలని, హాస్పిటల్స్ పర్యవేక్షణ కూడా సంబంధిత అధికారులు చేయాలని ఇంకెప్పుడు మరణాలు జరగకుండా చూడాలని కోరారు. అదేవిధంగా గుట్టుచప్పుడు కాకుండా బాల్య వివాహాలు జరుగుతున్నాయని, వీటిని అరికట్టాలని సూచించారు. బాల్య వివాహాలు చేయడం వల్ల టీనేజ్ ప్రెగ్నెన్సీలు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని, వాటిని కూడా అరికట్టాలంటే గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న టీనేజ్ ప్రెగ్నెన్సీ ఉన్న తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమాలు చేయాలని, తద్వారా తల్లిదండ్రులు చైతన్యవంతులు అవుతారన్నారు.డ్రగ్ ఇన్స్పెక్టర్ మాధవి మాట్లాడుతూ అర్హత గల గైనకాలజిస్ట్ వ్రాసిన ప్రిస్క్రిప్షన్ ప్రకారం వారికి మాత్రం డ్రగ్స్ ఇవ్వాలని, అలా కాకుండా అడిగిన వారికి అందరికీ మందులు ఇచ్చిన చో అట్టి మెడికల్ స్టోర్ యాజమాన్యముపై వైద్య శాఖ అధికారులు చర్యలు తీసుకుంటారాని హెచ్చరించారు.అదేవిధంగా ఎన్జీవో ప్రెసిడెంట్ భానుజ బాల్య వివాహ రహిత భారతదేశం, ఆడపిల్లగా నాకు బతికే హక్కు ఉంది అనే గోడ పత్రికలను ఆర్డీఓ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సబ్ డివిజనల్ పోలీస్, సి.రుసేంద్రబాబు, ఏపీపి తరపున ఎం.నాగేశ్వరి, ఆర్డిటి మెడికల్ డైరెక్టర్ డా.దుర్గేష్, పీడియాట్రిక్స్ హెచ్వోడి, డాక్టర్ రవికుమార్, గైనకాలజిస్ట్ హెచ్ఓడి, డాక్టర్, ప్రతిభా స్రవంతి, పెత్తలాజిస్ట్ హెచ్ఓడి, డాక్టర్, దీప్తి, ఎన్జీవో %ఠ% రెడ్స్ సి.బానుజ, డ్రగ్స్ ఇన్స్పెక్టర్, జి.మాధవి. యల్సిపిఓ సంధ్యారాణి, డెమో ఎం.త్యాగరాజ్, వెంకటేష్, కిరణ్ కుమార్, మానిటరింగ్ కన్సలెంట్ ఆశరాణి, పాల్గొన్నారు.

### బ్లాక్ బర్లీ, వైట్ బర్లీ పొగాకు

# పంట సాగును తాత్కాలికంగా నిషేధం



**బాపట్ల – నవభూమి :** బ్లాక్ బర్లీ, వైట్ బర్లీ పొగాకు పంట సాగును తాత్కాలికంగా నిషేధించినట్లు జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. ఆ మేరకు జిఓ ఆర్ టి నెంబర్:740 ఉత్తర్వులను ప్రభుత్వం అధికారికంగా జారీ చేసిందన్నారు. వ్యవసాయ, రెవెన్యూ, పోలీస్ శాఖల అధికారులతో స్థానిక కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుంచి శనివారం ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు. ఏడాది పాటు పొగాకు సాగు నిషేధించినట్లు కలెక్టర్ ప్రకటించారు. రైతులంతా ప్రత్యామ్నాయ పంటలవైపు దృష్టి సారించాలన్నారు. ప్రస్తుతం బ్లాక్ బర్లీ పొగాకు సంక్షోభంలో ఉన్న పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని ప్రభుత్వం తాత్కాలికంగా నిషేధాజ్ఞలు విధించిందన్నారు. ఈ విషయాలపై అన్ని గ్రామాలలో టామ్ టామ్ వేయించాలన్నారు. పొగాకు పంట వేయకుండా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. గ్రామ, మండల, డివిజన్, జిల్లా స్థాయిలో ఎన్ఫోర్స్మెంట్ టీములను నియమించామన్నారు. జిల్లా స్థాయి కమిటీలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, సంయుక్త కలెక్టర్, వ్యవసాయ శాఖ అధికారి, వైద్య ఆరోగ్యశాఖ అధికారి, లా అధికారి పనిచేస్తారన్నారు. నియమించిన బృందాలు క్షేత్రస్థాయిలో నిరంతరం నిఘా ఉంచాలన్నారు. ఒక్క ఎకరా పొగాకు పంట వేయకుండా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత వ్యవసాయ శాఖ అధికారులు, ఎన్ఫోర్స్మెంట్ అధికారులపై ఉందన్నారు. ఎక్కడైనా రహస్యంగా వైట్ బర్లీ, బ్లాక్ బర్లీ పొగాకు పంటలు వేస్తే వెంటనే పెరికి వేయాలన్నారు. నర్సరీలలో పొగనారు వేసినా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. పొగాకు రైతులు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయడానికి అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. రైతులు ఏడాది పాటు పొగాకు పంట వేయరాదని సూచించారు. బ్లాక్ బర్లీ పొగాకు పంటను 1,500 టన్నులు మార్క్ ఫెడ్ ద్వారా కనుగోలు చేశామన్నారు. పంటల సాగును దృష్టిలో ఉంచుకుని రైతుల కొరకు ఎరువులు, పురుగు మందులు సమృద్ధిగా ఉంచామని కలెక్టర్ చెప్పారు. గ్రామాలలో ఎరువుల కృత్రిమ కొరత సృష్టించడానికి వ్యాపారులు ప్రయత్నిస్తే క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నల్ల బజారు పూర్తిగా అరికట్టాలన్నారు. తహసిల్దార్, వ్యవసాయ శాఖ అధికారి, ఏ ఎస్ ఐ లను ఎన్ ఫోర్స్ మెంట్ టీమ్ లుగా నియమించామన్నారు. 25 బృందాలను నియమించగా ఎరువుల దుకాణాలన్ని తనిఖీలు చేయాలన్నారు. ఎరువులు అక్రమంగా నిల్వలు ఉంటే తక్షణమే కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. నియమించిన బృందాలన్నీ వారంలోగా నివేదిక సమర్పించాలన్నారు. యూరియా, డి ఏ పి ఎరువులు రైతులకు పూర్తిగా అందుబాటులో ఉన్నాయన్నారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందరాద్దన్నారు. సహకార సంఘాలు, ప్రైవేట్ డీలర్లు ఎరువులను నిల్వ ఉంచితే ఊరుకునే ప్రసక్తి లేదన్నారు. నల్ల బజారును పూర్తిగా అరికట్టాలని ఆయన ఆదేశించారు. మండల స్థాయిలోని బృందాలను ఆర్డీవోలు, వ్యవసాయ శాఖ ఏడీలు నిరంతరం పర్యవేక్షించాలన్నారు. ఈ సమావేశంలో ఇంచార్జి సంయుక్త కలెక్టర్, డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సుబ్రహ్మణ్యేశ్వర రావు, ఏడి అన్నపూర్ణ, ఆర్డీవోలు, తహసిల్దార్లు, పోలీస్ అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు, సచివాలయాల వ్యవసాయ సహాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఫేక్ వీడియోల ద్వారా ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తే చట్టపరంగా చర్యలు



**అనంతపురం ఆగస్టు 23 నవభూమి:**కూటమి ప్రభుత్వంపై అసత్య ప్రచారాలు చేస్తూ ప్రజల్లో అలజడి సృష్టించే వారిపై పోలీస్ చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి హెచ్చరించారు. ఫేక్ వీడియోలు ద్వారా ప్రభుత్వం పై దుష్ప్రచారం చేస్తూ ప్రజలను తప్పుదారి పట్టించి వారిని అయోమయానికి గురి చేస్తూ మానసికంగా ఇబ్బంది పెట్టేలా ఫేక్ ప్రచారం చేసే వారిపై ప్రభుత్వం చట్ట ప్రకారం పోలీస్ చర్యలు తీసుకుంటుందని తెలిపారు. సత్యసాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గం బుక్కపట్నం మండలం నార్సింపల్లి గ్రామానికి చెందిన వైసిపి మద్దతుదారుడు పలవాయి గారి రమేష్ సన్నాఫ్ రామప్ప అనే యువకుడు ఇలాంటి పెన్షన్కు అర్హుడు కానప్పటికీ తనకు వికలాంగుని పెన్షన్ రద్దు అయినట్టు ఫేక్ వీడియోస్ సృష్టించి వైసిపి సోషల్ మీడియా ద్వారా ప్రభుత్వం పైన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పైన రమేష్ అనే వ్యక్తి దుష్ప్రచారం చేశారు. ఇతనికి రెండు చేతులు రెండు కాళ్లు సక్రమంగా పనిచేస్తున్నాయని అయినప్పటికీ చేతులు లేనట్టు నటించి దివ్యాంగుడైన నా పెన్షన్ ను కూటమి ప్రభుత్వం రద్దుచేసిందని ఫేక్ వీడియో ద్వారా సోషల్ మీడియాలో వైరల్ చేయడం పై ఎమ్మెల్యే తీవ్రంగా మండిపడ్డారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే తీవ్రంగా ఖండించారు. ఇతనిపై బుక్కపట్నం పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసినట్లు తెలిపారు. నర్సింపల్లి కి చెందిన వైసీపీ మద్దతు దారుడైన రమేష్ గతంలో కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ పై తీవ్ర ఆరోపణలు చేసి సోషల్ మీడియా ద్వారా ఫేక్ వీడియోలు వైరల్ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్రంలో 64 లక్షల కుటుంబాలకు ప్రతి నెల ఒకటో తారీఖున తెల్లవారుజాము నుండి సూర్యాస్తమయం లోపు సుమారున్న రూ.34వేల కోట్లు అర్హులైన పేదలకు పెన్షన్ మంజూరు చేస్తూ దేశంలోని అత్యధిక పెన్షన్ మంజూరు చేస్తున్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ మాత్రమేనని తెలిపారు. ఎవరైనా ఉద్దేశపూర్వకంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ,మంత్రి నారా లోకేష్ బాబు,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జరిగిన కూటమి నాయకులపైన ఉద్దేశపూర్వకంగా ఫేక్ వీడియోలు ద్వారా దుష్ప్రచారం చేస్తే చట్టపరంగా చర్యలు తప్పవని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి హెచ్చరించారు.

## నీటి నిల్వలను ఎప్పటికప్పుడు తొలగించాలి

### మున్సిపల్ కమిషనర్ జి. రఘునాథరెడ్డి







**బాపట్ల – నవభూమి :** పురపాలక సంఘ పరిధిలోని పలు వార్డులలో శనివారం ఉదయం మున్సిపల్ కమిషనర్ జి. రఘునాథరెడ్డి పర్యటించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన, ప్రతి నెల మూడవ శనివారం నిర్వహించే స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం శీలం వారి పాలెం సచివాలయ పరిధి లో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వార్డు పరిధిలోని డ్రైనేజీ పూడికతీత పనులను , రోడ్ల వెంబడి గల పిచ్చి మొక్కల తొలగింపును, గృహాల మధ్య ఉపయోగంలో లేని నీటి తొట్టెల లో నిలిచిన నీటిని తొలగించారు. మున్కసిపల్ మీషనర్ గృహ యజమానులతో మాట్లాడుతూ ప్రమాదకర వ్యాధుల పట్ల ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గృహాల చుట్టుపక్కల పరిసరాలను ఎప్పుడూ కూడా శుభ్రంగా ఉంచుకోవాలని, ఉపయోగంలో లేని వస్తువులను తొలగించాలని అనవసరమైన నీటి నిల్వలను ఎప్పటికప్పుడు తొలగించాలని అన్నారు. ప్రమాదకరమైన వ్యాధులైన డెంగ్యూ, మలేరియా లాంటి వ్యాధులకు కారణమయ్యేే దోమల నివారణకు తీసుకోవాల్సిన చర్యలను గురించి ప్రజలకు వివరించారు. గృహాల మధ్య నీటి నిల్వలను గుర్తించి యాంటీ లార్వాల్ పిచికారి నిర్వహించి ఆయిల్ బాల్స్ ను ఉంచాలని ఆదేశించారు. అనంతరం వివేకానంద కాలనీ మునిసిపల్ పార్క్ ఆధునీకరణ, సుందరీకరణ పనులను డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్.ఎస్.అర్. కృష్ణా రెడ్డి తో కలిసి పరిశీలించారు. సుందరీకరణ పనులను వేగవంతం చేసి సాధ్యమైనంత త్వరలో పనులను పూర్తి చేస్తామని వివేకానంద కాలనీ సొసైటీ సభ్యులకు తెలియజేశారు. సూర్యలంక రోడ్డులోని అన్న క్యాంటీన్ ను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్ అక్కడికి వచ్చిన వారిని అడిగి ఆహార పదార్థాల నాణ్యత గురించి వివరాలు తెలుసుకున్నారు. స్వచ్ఛమైన త్రాగునీటిని ప్రజలకు అందుబాటులో ఉంచి క్యాంటీన్ పరిసరాలను ఎప్పుడు శుభ్రంగా ఉంచాలని అక్కడ సిబ్బందికి సూచించారు. వారి వెంట శానిటరీ ఇన్స్పెక్టర్లు సయ్యద్ నజీర్, సి.హెచ్ కరుణా పురపాలక సంఘ సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పొగాకు కొనుగోలు కేంద్రం వద్ద నిరసన తెలియజేస్తున్న ప్రజా సంఘాల నాయకులు,రైతులు

**బాపట్ల – నవభూమి :** పొగాకు రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని సిపియం జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య అన్నారు. శనివారం స్థానిక కర్లపాలెం ఎఫ్ సి ఐ గొడౌన్ పొగాకు కేంద్రం వద్ద ప్రజా సంఘాల నాయకులు,రైతులు నిరసన కార్యక్రము చేపట్టారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ పొగాకు పంట చివరి ఆకు వరకు కొనుగోలు చేస్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీని అధికారులు తుంగలోతొక్కి వారికి ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తున్నారన్నారు.పొగాకు రైతుల వద్ద నుండి కొనుగోలు చేయడానికి ఏర్పాటు చేసిన అధికారులాగా లేరని ప్రైవేట్ కంపెని వారికీ తక్కువ ధరకు అమ్మేదుకు ఏర్పాటు చేసిన వారిలాగా వీరి తీరు వుండదన్నారు. ఒక ప్రక్కన పొగాకు రైతులు నష్ట పోకుండ ఆదుకుంటామని ప్రభుత్వం చెబుతూనే ఇలా అధికారులతో కలసి రైతులను మోసం చేస్తున్నారన్నారు. పొగాకు బెడ్లను నాణ్యత లోపమని ఎక్కువ మంది రైతలవద్ద నుండి 6వేలకు కొనుగోలు చేస్తున్నారని, కొంత మంది రైతల వద్ద నుండి పొగాకు బెడ్లను తిరస్కరిస్తున్నారని ఇలా ప్రవేట్ వ్యాపారులకు లాభం చేకూరే విధంగా అధికారుల తీరు ఉందన్నారు. పొగాకు కేంద్రాల అతి తక్కువ ధరకు పొగాకును కొనుగోలు చేస్తూ రైతులకు తీవ్ర అన్యాయం చేస్తున్నారన్నారు. రైతులకు ప్రభుత్వం ఇచ్చిన హామిలను వెంటనే నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం టొబాకో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లవణా నిరసన చేస్తున్న రైతుల తో మాట్లాడుతూ పొగాకు రైతులను ఇబ్బంది పెట్టె అధికారులపై తక్షణమే చర్యలు తీసుకుంటామన్నారు. రైతులకు న్యాయం చేసే విధంగా అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమములో టొబాకో ప్రొక్యూర్మెంట్ డి.ఎం. కరుణ శ్రీ,కర్లపాలెం తాసిల్దారు షాకీర్ పాషా, ప్రజా సంఘం నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.





